జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
గురువారం 01 అక్టోబర్ 2026 పేజీలు:16










## ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

- లీగగ్ సర్వీసెస్ అథారిటి సెక్రటరీ నిహారిక

**నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి)**

రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం తాడూరు మండల పరిధిలోని లచ్చిరాం తాండ గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం లో ట్రైబల్ రైట్స్ పై న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. మిగతా 2 లో

# భూ సమస్యల శాశ్వత పరిష్కారమే భూ రీ-సర్వే లక్ష్యం



-పాఠశాలలో మౌళిక వసుతులకు ప్రాధాన్యత ఇవ్వాలి

-జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్



**నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి)**

నాగర్‌కర్నూల్ నియోజకవర్గ పరిధిలోని బిజినపల్లి మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామంలో కొనసాగుతున్న భూముల రీ-సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించి సర్వే సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం అక్కడున్న రైతులతో నేరుగా మాట్లాడి రీ సర్వే ప్రక్రియపై వారి అభిప్రాయాలను తెలుసుకుని రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న భూముల రీ సర్వేవల్ల కలిగే ప్రయోజనాలు,భూముల హద్దుల నిర్ధారణ,భూ రికార్డుల స్పష్టత తదితర అంశాలపై రైతులతో చర్చించిన కలెక్టర్ సర్వే ప్రక్రియ సక్రమంగా జరుగుతుందా,రైతులకు ఏ మైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా అనే విషయాలను తెలుసుకుని రైతులు తమ భూములకు స్పష్టమైన హద్దులు ఏర్పడటంతో పాటు భవిష్య త్తులో భూ సంబంధిత సమస్యలు తగ్గే అవకాశం ఉందని అన్నారు. మిగతా 2 లో




# అక్టోబర్ నెలంతా 30 పోలీస్ యాక్ట్

- మహబూబ్‌నగర్ జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు ముందస్తు చర్యలు
- అనుమతి లేకుండా సభలు, ర్యాలీలు, ధర్నాలు, ప్రదర్శనలు నిర్వహించొద్దు
- నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు: ఎస్పీ జానకి

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి బ్యూరో):**

మహబూబ్‌నగర్ జిల్లాలో శాంతిభద్రతలను కాపాడటంతో పాటు ప్రజల్లో ప్రశాంత వాతావరణాన్ని కొనసాగించేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం ముందస్తు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా అక్టోబర్ 1 నుంచి 31వ తేదీ వరకు 30 పోలీస్ యాక్ట్ అమలు చేయనున్నట్లు జిల్లా ఎస్పీ దరావత్ జానకి తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తల్లో భాగంగానే 30 పోలీస్ యాక్ట్‌ను అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మిగతా 2 లో

# లలితమ్మ అంత్యక్రియల్లో బీఆర్ఎస్ నాయకులు

**చిన్నంబావి, సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి)**

చిన్నంబావి మండల పరిధిలోని గడ్డ బస్వాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు మండడి చిదంబరెడ్డి మాతృమూర్తి మండడి లలితమ్మ అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. బుధవారం నిర్వహించిన అంత్యక్రియల్లో బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు వడ్డేమాన్ రామకృష్ణ, ఆటో తగరం కురుమయ్య పాల్గొని లలితమ్మ భౌతికకాయానికి నివాళులర్పించారు.అనంతరం చిదంబరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పిస్తూ లలితమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీల నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# మండడి లలితమ్మ మృతికి మాజీ ఎంపీపీ, జడ్పీటీసీ, నివాళి

**చిన్నంబావి, సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి)**

చిన్నంబావి మండల పరిధిలోని గడ్డబస్వాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు మండడి చిదంబరెడ్డి అమ్మ మండడి లలితమ్మ మృతి చెందారు. బుధవారం జరిగిన అంత్యక్రియలకు మాజీ జడ్పీటీసీ కేసిరెడ్డి వెంకటరమణమ్మ, మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ హాజరై లలితమ్మ భౌతికకాయానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు అంత్యక్రియల్లో పాల్గొన్నారు.



# భూ సమస్యల శాశ్వత పరిష్కారమే భూ రీ-సర్వే లక్ష్యం

మొదటిపేజీ తరువాయి





ఖానాపూర్ గ్రామ పరిధిలో మొత్తం 2,525 ఎకరాల 15 గుంటల భూములను రీ సర్వే ప్రక్రియలో తీసుకోవడం జరిగిందని ప్రభుత్వఅటవీ,ప్రైవేటు వ్యక్తుల పట్టా భూములను సమగ్రంగా సర్వే చేసి,క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవ పరిస్థితులకనుగుణంగా భూముల హద్దులను గుర్తించి నమోదు చేయడం మ్యాపులను ఆన్లైన్లో నమోదు చేయడం జరుగుతుందని,భూముల హద్దులు స్పష్టంగా ఉండటంతో భవిష్యత్తులో భూ వివాదాలు, హద్దులవిషయంలో తలెత్తే సమస్యలను తగ్గించేందుకు అవకాశం ఉంటుందని,భూ రీ-సర్వే ప్రక్రియను పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని, రైతులకు ఏమైనా సందేహాలు,సమస్యలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని వాటిని పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలుతీ సుకుంటామని,రైతులకు ముందస్తు సమాచారం ఇస్తున్నారా లేదా అనే విషయాన్ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.రీసర్వే జరుగుతున్న ప్రాంతంలోరైతులతో మాట్లాడిన కలెక్టర్ వారి భూముల వివరాలను తెలుసుకుని,సర్వే సమయంలో భూముల హద్దులను గుర్తించే ప్రక్రియ,రికార్డుల్లోని వివరాల నమోదు తదితర అంశాలపై రైతులను డిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కొందరు రైతులు మాట్లాడుతూ తమ భూములకు స్పష్టమైన హద్దులు ఏర్పడటంతోపాటు భవిష్యత్తులో భూ సమస్యలుతలెత్తకుండా ప్రభుత్వం చేపడుతున్న ఈ రీ-సర్వే ప్రక్రియ ఉపయోగకరంగా ఉంటుందని,రీ- సర్వేతో భూములకు సంబంధించిన వివరాలు మరింత స్పష్టంగా అందుబాటులోకి వస్తాయని రైతులు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు.అనంతరం ఖానాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించి పాఠశాలలో విద్యార్థులు,ఉపాధ్యాయుల హాజరు వివరాలను పరిశీలించి విద్యార్థుల సంఖ్య,తరగతుల వారీగా ఉన్న వివరాలు, పాఠశాలలో అందుబాటులోఉన్న మౌలికవసతులపై ప్రధానో పాధ్యా యుడు రాజారెడ్డిని అడిగి తెలుసుకున్నారు.పాఠశాలలో ప్రస్తుతం 124 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని ప్రధానోపాధ్యాయుడు కలెక్టర్కు వివరించారు.విద్యార్థుల సంఖ్యకనుగుణంగా తరగతి



గదులు,ఇతర మౌలిక వసతులు అవసరమని,పా ఠశాల భవనం శిథిలావస్థలో ఉందని,విద్యార్థులసంఖ్య ఎక్కువ ఉన్నందున మంచి వాతావరణంలో విద్య అందించేందుకు నూతన పాఠశాల భవనం లేదా అదనపు తరగతి గదులను మంజూరు చేయాలని,విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పాఠశాలలో అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.గ్రామస్తుల విజ్ఞప్తిపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి పాఠశాలకు అదనపు గదులను మంజూరు చేసేందుకు అవసరమైన స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్ విద్యార్థుల సంఖ్యపాఠశాల అవసరాలను,అందుబాటులోని స్థలాన్నిపరిగణనలోకి తీసుకుని చర్యలు చేపట్టాలని అధికారులతో చర్చించారు.విద్యార్థులకు సురక్షితమైనఅనుకూలమైన వాతావరణంలో విద్య అందేలా పాఠశాల మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కలెక్టర్ వెంట బిజినపల్లి తహసీల్దార్ మునీరుద్దీన్,ఎంపీడీవో,గ్రామ సర్పంచ్ ఇందిరా ,ప్రధానోపాధ్యాయుడు రాజారెడ్డి,సంబంధి త అధికారులు,గ్రామస్తులు ఉన్నారు.

# అక్టోబర్ నెలంతా 30 పోలీస్ యాక్ట్

మొదటిపేజీ తరువాయి

**అనుమతి తప్పనిసరి**

30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్న సమయంలో జిల్లా పోలీసుల అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ఊరేగింపులు, ర్యాలీలు, ధర్నాలు, ప్రదర్శనలు తదితర కార్యక్రమాలు నిర్వహించరాదని ఎస్పీ స్పష్టం చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే పరిస్థితులు ఏర్పడకుండా ప్రజలు పోలీసులకు సహకరించాలని ఆమె కోరారు.

**అత్యవసరమైతే 112కు సమాచారం**

ప్రజలు శాంతిభద్రతలకు భంగం కలిగించే ఎలాంటి కార్యక్రమాలకు పాల్పడకుండా సంయమనం పాటించాలని ఎస్పీ సూచించారు. అత్యవసర పరిస్థితులు ఏర్పడినప్పుడు వెంటనే డయల్ 112కు సమాచారం అందించాలని తెలిపారు. ప్రజల భద్రత, జిల్లాలో ప్రశాంత వాతావరణం కొనసాగించడం పోలీసుల ప్రధాన బాధ్యత అని పేర్కొంటూ, ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని కోరారు.

**ఉల్లంఘిస్తే చర్యలు**

30 పోలీస్ యాక్ట్ నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. జిల్లాలో శాంతిభద్రతలను కాపాడేందుకు ప్రజలు నిబంధనలను పాటించి పోలీస్ శాఖకు సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

మొదటిపేజీ తరువాయి




ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సెక్రెటరీ డిస్ట్రిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ నిహారిక హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చట్టాలపై కనీస అవగాహన కల్గి ఉండాలని,అవగాహన కల్గి ఉండడంతో సమాజంలో నేరాలు జరగకుండా అరికట్టవచ్చని అన్నారు.గిరిజన హక్కులపట్ల డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ అందిస్తున్న సేవలను వివరిస్తూ న్యాయ వాదిని పెట్టుకునే స్తోమత లేని వారికి మాసంస్థ తరుపున ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని,గిరిజనులు తమహక్కులను ఉపయోగించుకొని జీవితంలో గొప్ప స్థాయికి చేరుకోవాలన్నారు.కార్యక్రమంలో శ్రీరామ్ ఆర్య డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్,సర్పంచ్,గ్రా మ పంచాయతీ కార్యదర్శి,ప్రజలు పాల్గొన్నారు.

# పశువుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ వహించాలి

## - పశువుల వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలి

## - జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్







**నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి)**

నాగర్‌కర్నూల్ నియోజకవర్గ పరిధిలోని బిజినపల్లి మండల పరిధిలోని నందివడ్డేమాన్ గ్రామములోని ప్రాథమిక పశు వైద్య కేంద్రములో కొనసాగుతున్న ఫెర్టిలిటీ క్యాంప్,కృత్రిమ గర్భధారణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ బుధవారం పరిశీలించి క్యాంప్‌లో పశువులకు అందిస్తున్న వైద్య సేవలను స్వయంగా పరిశీలించి పశు వైద్యులు,సిబ్బందిని కార్యక్రమనిర్వహణకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకుని,పశువుల సంతానోత్పత్తి సామర్థ్యాన్ని పెంచేందుకు చేపడుతున్న కృత్రిమ గర్భధారణ కార్యక్రమ అమలు తీరును కలెపరిశీలించారు.గ్రామంలోని పశు పోషక రైతులకు ఈ కార్యక్రమం ద్వారా అందుతున్న సేవలు,కృత్రిమ గర్భధారణ చేయించుకున్న పశువుల వివరాలు,సంతానోత్పత్తికి సంబంధించిన అంశాలపై పశువైద్యులను అడిగి తెలుసుకుని పశువులకు అందిస్తున్న వ్యాధి నిరోధక టీకాలపై కలెక్టర్ ప్రత్యేకంగా ఆరా తీసి ముద్ద చర్మ వ్యాధి,జబ్బ వ్యాధి,గొంతువాపు తదితర వ్యాధుల నివారణకు పశువులకు టీకాలు అందుతున్నాయా,ఎంతమంది పశువులకు టీకాలు వేశారు, ఇంకా ఎన్ని పశువులకు టీకాలు వేయాల్సి ఉంది అనే వివరాలను పశువైద్యులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో పశువుల సంఖ్య,నమోదైన పశువుల వివరాలు, పశువుల ఆరోగ్యపరిస్థితి,వ్యాధుల వ్యాప్తి నివారణకుతీసుకుంటున్న చర్యలు,పశువులకు వ్యాధులు సోకినప్పుడు వెంటనే గుర్తించి సకాలంలో వైద్య సేవలు అందించాలని,వ్యాధులు వ్యాప్తిచెందకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత పశువైద్య సిబ్బందికి సూచించారు. అనంతరం పశువైద్య కేంద్రానికి వచ్చిన రైతులు,పశు పోషకులతో జిల్లా కలెక్టర్ నేరుగా మాట్లాడి పశువులకు వైద్య సేవలు ఎలా అందుతున్నాయి,అవసరమైన సమయంలో పశువైద్యులు అందుబాటులో ఉంటున్నారా,టీకాలు సకాలంలో వేస్తున్నారా,కృత్రిమ గర్భధారణ సేవలు అందుతున్నాయా వంటి అంశాలను రైతులను అడిగి తెలుసుకున్నారు.పశువుల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పశువులకు ఏదైనా అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే సమీపంలోని పశు వైద్య కేంద్రాన్ని సంప్రదించాలని తెలిపారు.పశుసంపద అనేది రైతుల జీవనోపాధికి ముఖ్యమైన ఆధారమని,పశువుల ఆరోగ్యం మెరుగ్గా ఉన్నప్పుడే పశుపోషక రైతులకు ఆర్థిక ప్రయోజనం చేకూరుతుందని,పశువులకు అవసరమైన టీకాలను సకాలంలో అందించడం ద్వారా వివిధ అంటువ్యాధులను నియంత్రించవచ్చని,గ్రామాల్లో పశువుల ఆరోగ్య పరిస్థితిని నిరంత పర్యవేక్షిస్తూ,వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే అవసర మైన వైద్య సేవలు అందించాలని పశు వైద్య సిబ్బందికి సూచించారు.కృత్రిమ గర్భధారణ ద్వారా పశువుల సంతానోత్పత్తి సామర్థ్యాన్ని మెరుగుపరచడం డంతో పాటు నాణ్యమైన పశుసంపద అభివృద్ధికి అవకాశం ఉంటుందని,అర్హత కలిగిన పశువులకు కృత్రిమ గర్భధారణ సేవలు సకాలంలో అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు.గ్రామంలోని పశువుల పూర్తి వివరాలను నమోదుచేసుకోవడంతో పాటు పశువులకు వేసిన టీకాలు,అందించిన వైద్య సేవలు,కృత్రిమ గర్భధారణ తదితర వివరాలను పద్ధతిగా నమోదుచేయాలని,పశువైద్య కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన సేవలు అందించాలని తెలిపారు.కలెక్టర్ వెంట బిజినపల్లి తాహసిల్దార్ మునీరుద్దీన్, ఎంపీడీవో,నందివడ్డేమాన్ గ్రామం సర్పంచ్ తిప్పిరెడ్డి సుగుణమ్మ,ఉప సర్పంచ్ చింతల నాగ రాజు,వార్డు సభ్యులు,పశుసంవర్ధకశాఖ అధికారులు,పశువైద్యులు,సిబ్బంది,రైతులు ఉన్నారు.

# ఆహార భద్రతకు పటిష్ట చర్యలు

## - కల్తీ, కలుషిత ఆహారంపై నిరంతర నిఘా.. 'ఈట్ రైట్' కార్యక్రమాన్ని విస్తరించాలి

## - ప్రతి నెలా ఆహార నమూనాల సేకరణపరీక్షలు.. గ్రామీణ ప్రాంతాల్లో నమోదు, లైసెన్సులపై దృష్టి: కలెక్టర్ ఖుష్బూ గుప్తా



**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి బ్యూరో):**

ప్రజలకు నాణ్యమైన, సురక్షితమైన ఆహారం అందేలా జిల్లాలో ఆహార భద్రత చర్యలను మరింత పటిష్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. ఆహార నాణ్యతపై నిరంతర పర్యవేక్షణతో పాటు, కలుషిత ఆహారం వల్ల కలిగే అనారోగ్యంపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలని సూచించారు.బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన జిల్లా ఆహార భద్రత కమిటీ సమావేశంలో కలెక్టర్ పాల్గొని జిల్లాలో అమలవుతున్న ఆహార భద్రత కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు. గత సమావేశంలో చర్చించిన అంశాలు, వాటిపై సంబంధిత శాఖలు తీసుకున్న చర్యలను పరిశీలించారు.

### 200 ఆహార సంస్థల నమోదు.. 67 లైసెన్సులు

గత త్రైమాసికంలో ఆహార భద్రత శాఖ చేపట్టిన కార్యక్రమాలను అధికారులు కలెక్టర్‌కు వివరించారు. జిల్లాలో ఇప్పటివరకు 200 ఆహార వ్యాపార సంస్థలను నమోదు చేయగా, 67 సంస్థలకు లైసెన్సులు జారీ చేసినట్లు తెలిపారు. ఆహార నాణ్యతను నిర్ధారించేందుకు ప్రతి నెలా 12 ఆహార నమూనాలను సేకరించి ప్రయోగశాలలకు పంపుతున్నట్లు వెల్లడించారు. ఇప్పటివరకు వివిధ ప్రాంతాల నుంచి 36 ఆహార నమూనాలను సేకరించి పరీక్షల కోసం ప్రయోగశాలలకు పంపినట్లు వివరించారు.

### పాఠశాలల్లో 'ఈట్ రైట్'పై అవగాహన

విద్యార్థుల్లో ఆహార భద్రత, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను పెంపొందించేందుకు జిల్లాలోని ఏడు పాఠశాలలను 'ఈట్ రైట్' కార్యక్రమానికి ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమాన్ని నాలుగు దశల్లో అమలు చేస్తున్నట్లు వివరించారు. మొదటి దశలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులను ఎఫ్ఎస్ఎస్ఏఐ పోర్టల్‌లో నమోదు చేస్తుండగా, రెండో దశలో పాఠశాల స్థాయి ఆహార భద్రత కమిటీల్లో తల్లిదండ్రుల ప్రతినిధులను భాగస్వామ్యం చేస్తున్నట్లు తెలిపారు.విద్యార్థుల్లో అవగాహన పెంచేందుకు వ్యాసరచన, చిత్రలేఖనం వంటి పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమాలకు సంబంధించిన ఫొటోలు, వివరాలను ఎఫ్ఎస్ఎస్ఏఐ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తూ, విజేతలకు బహుమతులు అందజేస్తున్నట్లు వివరించారు.

### గ్రామీణ ప్రాంతాల్లోనూ పర్యవేక్షణ

'ఈట్ రైట్' కార్యక్రమాన్ని జిల్లాలోని మరిన్ని పాఠశాలలకు విస్తరించేందుకు విద్యాశాఖ సహకారం అందించాలని ఆహార భద్రత శాఖ అధికారులు కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆహార వ్యాపార సంస్థల నమోదు, లైసెన్సుల జారీ ప్రక్రియను వేగవంతం చేసేందుకు గ్రామ పంచాయతీ కార్యదర్శులకు తగిన సూచనలు ఇవ్వాలని పంచాయతీ అధికారులను కోరారు.కలుషిత ఆహారం ద్వారా కలిగే వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు వైద్య, ఆరోగ్య శాఖ సహకారం అందించాలని, సంక్షేమ వసతి గృహాల్లో పరిశుభ్రత, పారిశుద్ధ్య ప్రమాణాల నిర్వహణకు సంక్షేమ శాఖ అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎ. నిర్మల, జిల్లా ఆహార భద్రత అధికారి నీలిమ, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ బి. శ్రీలతతో పాటు విద్యాశాఖ, వైద్యఆరోగ్య శాఖ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖలు, పంచాయతీరాజ్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ టీచర్ పోస్టులకు 467 మంది ఇంటర్వ్యూకు హాజరు

- 165 పోస్టుల భర్తీకి కొనసాగుతున్న ఎంపిక ప్రక్రియ
- 494 మంది దరఖాస్తు.. 467 మంది అభ్యర్థుల హాజరు

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి బ్యూరో):**

జిల్లాలో ఖాళీగా ఉన్న 165 అంగన్‌వాడీ టీచర్ పోస్టుల భర్తీకి ఎంపిక ప్రక్రియ కొనసాగుతోంది. ఇందులో భాగంగా గత రెండు రోజులుగా నిర్వహించిన ఇంటర్వ్యూలకు దరఖాస్తు చేసుకున్న 494 మంది అభ్యర్థుల్లో 467 మంది హాజరయ్యారు. మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న ఇంటర్వ్యూలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ తన ఛాంబర్‌లో నిర్వహించారు. అభ్యర్థుల వివరాలను పరిశీలించి ఇంటర్వ్యూ ప్రక్రియను కొనసాగించారు. ఇంటర్వ్యూ ప్యానెల్‌లో జిల్లా రెవెన్యూ అధికారి ఎ. నిర్మల, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎ. శ్రీనివాసులు, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి జరీనా బేగం పాల్గొన్నారు.



# రెడ్‌క్రాస్ సేవలను మరింత విస్తరించాలి

- ప్రజలకు అవసరమైన మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలి : కలెక్టర్ ఖుష్బూ గుప్తా
- నూతన చైర్మన్, మేనేజింగ్ కమిటీ సభ్యులకు అభినందనలు

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి బ్యూరో):**

ప్రజలకు మరింత విస్తృతంగా సేవలు అందించేలా రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను విస్తరించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా సూచించారు. సమాజ అవసరాలను గుర్తించి ప్రజలకు ఉపయోగపడే మరిన్ని కార్యక్రమాలను చేపట్టాలని ఆమె కోరారు. నూతనంగా ఎన్నికైన రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ ఎస్. రవికుమార్‌తో పాటు మేనేజింగ్ కమిటీ సభ్యులు బుధవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తాను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్, మేనేజింగ్ కమిటీ సభ్యులను కలెక్టర్ అభినందించారు. రెడ్‌క్రాస్ సొసైటీ ద్వారా ఇప్పటికే నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను మరింత విస్తరించి, ప్రజలకు అవసరమైన సేవలను అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. సమాజంలోని అవసరాలను గుర్తించి సేవా కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని, రెడ్‌క్రాస్ సేవలు మరింత మంది ప్రజలకు చేరేలా కృషి చేయాలని కలెక్టర్ ఆకాంక్షించారు. నూతన కమిటీ ఆధ్వర్యంలో రెడ్‌క్రాస్ సొసైటీ మరింత చురుకుగా పనిచేసి ప్రజలకు సేవలందించాలని ఆమె కోరారు.



# జాతీయ రహదారి పనులు వేగవంతం చేయాలి

- ప్రమాదాల నివారణకు తక్షణ భద్రతా చర్యలు చేపట్టాలి
- బ్లాక్ స్పాట్లను గుర్తించి ప్రమాద నివారణ చర్యలు ముమ్మరం చేయాలి
- పనుల్లో జాప్యంపై అసంతృప్తి.. నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి: కలెక్టర్ ఖుష్బూ గుప్తా

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి బ్యూరో):**

జిల్లాలో జాతీయ రహదారులపై కొనసాగుతున్న నిర్మాణ, మరమ్మతు పనులను వేగవంతం చేసి, రోడ్డు ప్రమాదాల నివారణకు అవసరమైన భద్రతా చర్యలను తక్షణమే చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. రహదారి భద్రత విషయంలో నిర్లక్ష్యానికి తావులేకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశానికి ఎస్పీ దరావత్ జానకితో కలిసి కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలోని జాతీయ రహదారులు, ప్రధాన రహదారులపై భద్రతా పరిస్థితులు, ప్రమాదాల నివారణకు చేపట్టిన చర్యలు, గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలు పురోగతిపై అధికారులతో సమీక్షించారు.

**బ్లాక్ స్పాట్లపై ప్రత్యేక దృష్టి:**

జాతీయ రహదారులపై ప్రమాదాలకు అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి, ఆయా బ్లాక్ స్పాట్ల వద్ద అవసరమైన రహదారి భద్రతా చర్యలను చేపట్టాలని కలెక్టర్ సూచించారు. రోడ్ల నిర్మాణం, మరమ్మతులు, అప్రోచ్ రోడ్లు, లైటింగ్, సైన్ బోర్డులు తదితర పనులను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు.

**బాలానగర్ పనుల్లో జాప్యంపై అసంతృప్తి:**

బాలానగర్ సమీపంలోని జాతీయ రహదారి పనుల్లో జరుగుతున్న జాప్యంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న అప్రోచ్ రోడ్ల పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఒక అప్రోచ్ రోడ్డును అక్టోబర్ నెలాఖరులోగా, మరో అప్రోచ్ రోడ్డును నవంబర్‌లోగా పూర్తి చేస్తామని అధికారులు తెలిపిన నేపథ్యంలో, పనులను వెంటనే ప్రారంభించి వేగవంతం చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. నిర్మాణ పనుల కారణంగా వాహనదారులు, ప్రయాణికులకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.

**రాజాపూర్, పోలేపల్లి పనులు త్వరగా పూర్తి చేయాలి:**

రాజాపూర్, పోలేపల్లి సెజ్ ప్రాంతాల్లో పెండింగ్‌లో ఉన్న రహదారి సంబంధిత పనులను పోలీస్, జాతీయ రహదారుల శాఖ అధికారులు సమన్వయంతో త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అవసరమైన చోట సాయిల్ వర్క్స్ తదితర పనులను కూడా పూర్తి చేయాలని సూచించారు.



**లైటింగ్ పనులకు ప్రాధాన్యం**

అంబటిపల్లిదివిటిపల్లి, ఇతర బైపాస్ రోడ్ల వద్ద లైటింగ్ పనులను, పాలకొండ బైపాస్ రోడ్డులో లైట్లకు విద్యుత్ కనెక్షన్లకు సంబంధించిన పనులను వెంటనే పూర్తి చేయాలని విద్యుత్ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రహదారులపై తగినంత వెలుతురు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జడ్చర్లకల్వకుర్తి రహదారితో పాటు ఇతర ప్రాంతాల్లో రోడ్డు భద్రతకు సంబంధించిన అంశాలను పోలీస్ శాఖతో సమన్వయం చేసుకుని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ప్రమాదాల నివారణకు అవసరమైన చోట రోడ్ సేఫ్టీ చర్యలను గుర్తించి అమలు చేయాలని సూచించారు. రోడ్డు భద్రతా పనులకు నిర్ణయించిన గడువులను అధికారులు కచ్చితంగా పాటించాలని, పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజల ప్రాణ భద్రతకు సంబంధించిన అంశంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వరాదని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎ. నిర్మల, అదనపు ఎస్పీ ఎన్.బి. రత్నం, మున్సిపల్ కమిషనర్ రామానుజుల రెడ్డి, ఆర్అండ్‌బీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, జాతీయ రహదారుల శాఖ అధికారులు, పోలీస్, విద్యుత్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేద్దాం - ఊరుకొండ సబ్ ఇన్స్పెక్టర్ రమాదేవి

**నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి బ్యూరో)**

బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేద్దామని ఊరుకొండ ఎస్సై రమాదేవి అన్నారు. బుధవారం యాక్సిస్ టు జస్టిస్ ప్రాజెక్ట్ లో భాగంగా కోనేరు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలన సన్ బోర్డ్స్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థ గ్రామాలలో బాల్య వివాహాలు జరగకుండా ఊరుకొండ మండలంలోని ప్రతి దేవాలయంలో బాల్య వివాహాలు చేయరాదని సన్ బోర్డ్స్ ఏర్పాటు చేయడం ద్వారా కొందరిలోనైనా మార్పు వస్తుందని సమస్త అవగాహన కార్యక్రమాలు చేయడం అభినందనీయమని అన్నారు.గ్రామాలలో ఎక్కడ కూడా బాల్య వివాహాలు చేయరాదని చట్టరిత నేరం అని అన్నారు . 18 సంవత్సరాలు అమ్మాయికి ,21సంవత్సరాలు అబ్బాయికి వయసు నిండిన తర్వాతనే వివాహాలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోనేరు సంస్థ కల్వకుర్తి ఏరియా కోఆర్డినేటర్ ఎం శ్రీనివాసులు. కానిస్టేబుళ్లు తదితరులున్నారు.



# పిల్లల్లో పౌష్టికాహార లోపం రాకుండా చూడాలి

## -బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి జి.బలరాం రెడ్డి

**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి):** అంగన్వాడీ కేంద్రాల్లోని పిల్లల్లో పౌష్టికాహార లోపం రాకుండా చూడాలని, ఇందుకోసం వారికి క్రమం తప్పకుండా సరైన మోతాదులో పౌష్టికాహారాన్ని అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి జి.బలరామ్ రెడ్డి అన్నారు. బుధవారం నారాయణపేట జిల్లా మక్తల్ మండలం ఖానాపూర్ గ్రామంలోని అంగన్వాడి కేంద్రాలను బిజెపి నేతలు సందర్శించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బలరాం రెడ్డి మాట్లాడుతూ పోషణ మాసంలో భాగంగా పిల్లలు, గర్భిణీ మహిళలు, బాలింతలకు పౌష్టికాహారం పట్ల తగిన అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా గర్భిణీ మహిళలు ఐరన్ లోపంతో బాధపడితే పుట్టబోయే పసిపిల్లలపై ఆ ప్రభావం ఉంటుందన్నారు. ఇందుకు గాను గర్భిణీ మహిళలు ఐరన్ ఎక్కువగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో గర్భిణీలు, బాలింతలకు అవసరమైన పౌష్టికాహారాన్ని ఉచితంగా అందజేయడం జరుగుతుందని, వారు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ జయశ్రీ, నాయకులు వెంకట రాములు, ప్రతాప్ రెడ్డి, ఆడేం సత్యనారాయణ, నరసింహారెడ్డి, సురేష్, జావేద్ హుస్సేన్, అంగన్వాడీ టీచర్లు అనసూయ, రేవతి, ఆశ వర్కర్ అమీనా తదితరులు పాల్గొన్నారు.



# పుస్తక పఠనమే విద్యార్థుల జ్ఞానం

## - జ్ఞాపకశక్తి వికాసానికి దోహదం

## - విద్యా సంచాలకులు ఎం.సోమిరెడ్డి

**నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి)** విద్యార్థులు పాఠ్యపుస్తకాలతోపాటు కథలు,సాహిత్యం,చరిత్ర, విజ్ఞానం ఇతర అంశాలకు సంబంధించిన పుస్తకాలను విస్తృతంగా చదవడం ద్వారా జ్ఞానాన్ని పెంపొందించుకోవడంతోపాటు సృజనాత్మక ఆలోచన శక్తి,ఊహాశక్తి,జ్ఞాపకశక్తిని అభివృద్ధి చేసు కోవచ్చని హైదరాబాద్ ప్రాంతీయ విద్యా సంచాలకులు (ఆర్జేడీ) ఎం.సోమిరెడ్డి అన్నారు. బుధవారం కొల్లాపూర్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ని సందర్శించి విద్యార్థుల అవసరాలకు తన సొంత నిధుల నుంచి రూ.50 వేల విలువైన సామగ్రి అందజేశారు.ఇందులో 40 వేల విలువైన రోటి మేకింగ్ మిషన్‌తో,10 వేల విలువైన తెలుగు, ఇంగ్లీష్,హిందీ భాషలకు సంబంధించినకథలు,సాహిత్యం,చరిత్ర,పెద్ద బాలశిక్ష తదితర అంశాలతో కూడిన సుమారు 100 రకాల పుస్తకాలను విద్యార్థులకు అందజేసి,అనంతరం విద్యార్థులతో కలిసి పుస్తక పఠనంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తకాలను చదవడమే కాక అందులోని విషయాల్ని అర్థం చేసుకుని,వాటి ద్వారా కొత్త విషయాలను తెలుసుకునే విధంగా పఠన అలవాటును పెంపొందించుకొని, భాషా నైపుణ్యాలు, ఆలోచనా విధానం, ఊహాశక్తి, సృజనాత్మకతను అభివృద్ధి చేసుకోవాలని,రోజూ కొంత సమయాన్ని పుస్తక పఠనానికి కేటాయించి వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుకోవచ్చని, భాషలు, సాహిత్యం, చరిత్ర,విజ్ఞానానికి సంబంధించిన పుస్తకాల్ని చదివి పరిజ్ఞానాన్ని సంపాదించుకోవాలని, విద్యార్థుల విద్యాభివృద్ధికి అవసరమైన పుస్తకాలు,ఇతర సదుపాయాలు పాఠ శాలల్లో అందు బాటులోకి తేవవడంతో పాటు పఠ న సంస్కృతిని ఉపాధ్యాయులు మరింత ప్రోత్సహించాలని,కేజీబీవీలలో ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా,వసతి సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు. అనంతరం కొల్లాపూర్ లోని ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు శాతాన్ని పరిశీలించి ప్రాథమిక స్థాయి నుంచే బల మైన విద్యా పునాది ఏర్పడేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించా లాన్నారు.ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ మండల విద్యాధికారి, కేజీబీవీ ప్రత్యేక అధికారి నారాయణమ్మ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





# రుసుంపల్లిలో ప్రభుత్వ వైద్యుల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

## గ్రామ ప్రజలకు వైద్య సేవలు..

## సర్పంచ్ చొరవపై అభినందనలు

**ప్రజా జ్యోతి గండీడ్:** రుసుంపల్లి గ్రామంలో ఈరోజు మహమ్మదాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయం సమీపంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ప్రభుత్వ వైద్యులు, సిబ్బంది గ్రామ ప్రజలకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి వైద్యుల సూచన మేరకు ఉచితంగా మందులు అందజేశారు.

ఈ సందర్భంగా ప్రధాన వైద్య అధికారి, వైద్య సిబ్బంది గ్రామ ప్రజలకు ఆరోగ్య పరిరక్షణపై పలు సూచనలు చేశారు. గ్రామ ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడంలో గ్రామ సర్పంచ్ చేసిన చొరవపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, పంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు, యువకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# భూ సమస్యల శాశ్వత పరిష్కారానికే భూ భారతి రీ సర్వే అదనపు కలెక్టర్ శ్రీను

**కృష్ణా సెప్టెంబర్ 30(ప్రజా జ్యోతి)** కృష్ణ మండల పరిధిలోని ముడుమాల్ దొడ్డి,మురహార్ దొడ్డి గ్రామ పరిధిలోని రైతులతో బుధవారం భూ భారతి భూ రీ సర్వేపై తెలంగాణ రెవెన్యూ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన భూ భారతి భూ రీ సర్వేకు రైతులు అందరూ సహకరించాలని అదనపు కలెక్టర్ శ్రీను కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రీ సర్వే వల్ల అనేక రకాలైన భూ సమస్యలు పరిష్కారం అవుతాయని, ఎలాంటి వివాదాలకు తావు లేకుండా ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. ఇట్టి కార్యక్రమానికి రైతులందరూ తమ సహకారం అందజేసి వారి సమస్యల పరిష్కారం చేసుకోవాలని ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ శ్రీనివాస్, యస్ ఐ నవీద్, ఆర్ ఐ, శ్రీశైలం, గ్రామ సర్పంచ్ బాలరాజ్,ఉపసర్పంచ్ రంగమ్మ,పంచాయితీ సెక్రటరీ రాజు,జీ పి ఓ లు సునీత,బాలరాజ్, వెంకటయ్య, గ్రామ వార్డు సభ్యులు అధికార పార్టీ నాయకులు కాద్రు తమ్మప్ప, జీ బస్వరాజు,బీజీపీ పార్టీ నాయకులు దండు రాఘవేంద్ర మరియు తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలి

## - ఆసరా పింఛన్లపై లబ్ధిదారులతో కలెక్టర్ ముఖాముఖి

## - జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్

## - అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ ఫలాలు అందాలి







**నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి)**

అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా అధికారులు చర్యలుతీసుకోవాలని జిల్లా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ఆదేశించారు. బుధవారం బిజినపల్లి మండలం నంది వడ్డేమాన్ గ్రామంలోని పోస్ట్ ఆఫీస్‌ను సందర్శించారు. ఈ సందర్బంగా పెన్షన్ పంపిణీ ప్రక్రియను పరిశీలించి పోస్టాఫీస్ద్వారా పింఛన్లు పొందుతున్న లబ్ధిదారుల వివరాలను సంబంధిత అధికారులనడిగి తెలుసుకు పింఛన్లు సకాలంలో అందుతున్నాయా,పింఛన్ తీసుకొనే సమయంలో లబ్ధిదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారా అనే విషయాలను స్వయంగా లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు.గ్రామానికి చెందిన వృద్ధాప్య పింఛన్ లబ్ధిదారు ఎరుకలి బాలమ్మ,దివ్యాంగ పింఛన్ లబ్ధి దారుడు మ్యాతరి బుచ్చయ్యతో కలెక్టర్ నేరుగామాట్లాడి,పింఛన్ అందుతున్న తీరును, పింఛన్ పొందడంలో ఎదురవుతున్న సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం పింఛన్ల పంపిణీకి సంబంధించిన వివరాలను పోస్టుఆ ఫీస్ అధికారులనుంచి సేకరించగా దివ్యాంగ పింఛన్ లబ్ధిదారు బుచ్చయ్య తనకు ప్రభుత్వం నుంచి పింఛన్ అందుతోందని,తనకు ఇందిరమ్మ ఇల్లు, వీల్‌చైర్ అందజేయాలని కలెక్టర్‌ను కోరారు. దీనిపై స్పందించిన కలెక్టర్ ఇందిరమ్మ ఇల్లు,వీల్‌చైర్ కు లబ్ధిదారుడి అర్హతను నిబంధనల ప్రకారం పరిశీలించి అర్హత ఉన్నట్లయితే అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సామాజిక భద్రతా పింఛన్లు వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, ఒంటరి మహిళ లు,చేనేత కార్మికులు,గీత కార్మికులు, ఇతర అర్హులైన వర్గాలకు ఆర్థికభరోసాను కల్పిస్తున్నాయని,క్షేత్ర స్థాయిలో అర్హులైన లబ్ధిదారులను గుర్తించి, వారికి పింఛన్లు సకాలంలోఅందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, పింఛన్ల పంపిణీలో లబ్ధిదారులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని,ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో పారదర్శకతకు ప్రాధాన్యత ఇస్తూ,అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ పథకా ల ప్రయోజనాలు చేరేలా అధికారులు బాధ్యతతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

---

# “ఎకరానికి 70 వేల నష్టపరిహారం ఇవ్వాలి“

## - సిపిఎం జిల్లా కార్యదర్శి ఎల్ దేశ్యనాయక్



**నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి బ్యూరో)**



అచ్చంపేట మండలం లోని చెంచు పలుగు తండా రైతుల పంట పొలాలను సిపిఎం అచ్చంపేట నియోజకవర్గం బృందం బుధవారం పరిశీలించడం జరిగింది. ఈ మేరకు గిరిజన రైతులతో వారి పంట నష్టం వాటిల్లిన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశ నాయక్ మాట్లాడుతూ.. కొన్ని ఎకరాల భూమిలో పత్తి పంటను సాగు చేయడం జరిగిందని, వేసిన పంటకు విత్తనాలు ఫర్టిలైజర్ పెస్టిసైడ్స్ కూలీలకు కూలి మిగతా ఖర్చులన్నీ ఎకరాకు 70 వేల వరకు ఖర్చు అయ్యాయని గుర్తు చేశారు వర్షాలుసకాలంలో పడకపోవడంతో నీళ్లు లేక ఎర్ర తెగులుతో పంట గిటారుగా మారి ఎర్రగా ఉందని దీంతో పత్తి చేను కాయలు తక్కువ మోతాదులో కాషాయని అందువల్ల దిగుబడి పూర్తిగా తగ్గిపోయి రైతులు సిపిఎం బృందానికి తమ గోడును చెప్పుకున్నారు రైతు అప్పుల ఫాలు అయ్యే పరిస్థితి ఏర్పడిందని చేసిన కష్టం కూడా దిగుబడి వచ్చే పరిస్థితి లేదని ఆ రైతు ఆవేదన వ్యక్తం చేశారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యు లు గారికి తెలిపారు . వర్షాలు లేకపోవడం ఒక కారణం అయితే కరెంటు సరఫరా కూడా నిరంతరాయంగా రావాల్సింది కేవలం 10 గంటలు మాత్రమే ఇస్తుండడంతో బోర్లు ఉన్న కరెంటు లేక ఉపయోగం లేకుండా పోయిందని వారు అన్నారు కాబట్టి కరెంట్ సరఫరా పూర్తిస్థాయిలో చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా దిగుబడి లేకపోవడంతో పంటలు రైతాంగం తీవ్రంగా నష్టపోయారని కాబట్టి వ్యవసాయ రుణాలన్నీ రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. తక్షణమే రైతులకు ఎండిపోయిన పంటలను సర్వే చేసి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఎకరానికి 70 వేల చొప్పున చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వై ఎస్ ఐ శాఖకు సంబంధించిన అగ్రికల్చర్ ఏవో ఏడిఏ ఎండిపోయిన పంటల వద్ద సందర్శించి పూర్తి స్థాయిలో పంటల నష్టం అంచనా వేసి ప్రభుత్వానికి అందజేయాలని ఈ సందర్భంగా దేశ నాయక్ వ్యాఖ్యానించారు. అదే మాదిరిగా ఈ మధ్యకాలంలో తెలంగాణ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతు వివేదికలు నిర్మించిన ఆ వేదికల్లో వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని వారు ఆరోపించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సైదులు అమ్రాబాద్ మండల కార్యదర్శి మల్లేష్ సిపిఎం నాయకురాలు దేవులి రైతులు వాల్యా లచ్చ గోపాల్ రాజు చాంప్లి గోపాల్ నాయక్ శ్రీను ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# రేపల్లె గ్రామస్తులు అందరూ మతాలకు అతీతంగా కలిసి మెలిసి ఉండాలి

-రేపల్లె గ్రామంలో ఘనంగా పౌరహక్కుల దినోత్సవం

-గ్రామస్తులతో కలసి సహపక్తి భోజనం -అంటరానితనం పాటించడం లేదా ప్రోత్సహించడం నేరం

-ఉన్నత చదువులు చదివితే ఆలోచన విధానాల్లో మార్పు

- జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బి.కురుమన్న













**గద్వాల (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 30:**

రేపల్లె గ్రామంలో కులాంతర వివాహం చేసుకోవడంతో ఎస్సీ వర్గానికి చెందిన అబ్బాయి ఇల్లును కూల్చివేసిన సంగతి మన అందరికి తెలిసిన సంగతే.బుధవారం రేపల్లె గ్రామంలో గ్రామ సర్పంచ్ మద్దిలేటి అధ్యక్షతన పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు.ఎస్సై శ్రీకాంత్, డిప్యూటీ తహసీల్దార్ అజిత్ కుమార్,సోషల్ వెల్ఫేర్ వార్డెన్లు అధికారులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిషన్ సభ్యులు మాట్లాడుతూ,గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆదేశానుసారం రేపల్లె గ్రామంలో పౌరహక్కుల దినోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందన్నారు.గ్రామస్తులందరూ మతాలకతీతంగా కలిసిమెలిసి ఉండాలని,రెండు గ్లాసుల విధానం లేకుండాచూసుకోవాలని కోరారు.అలాగే దేవాలయంలోకి అడ్డుకునే ప్రయత్నం చేయకుండా అందరికీ సమాన హక్కు ఉండే విధంగా చూడాలని, ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలని,దళితుల పట్ల వివక్ష చూపరాదని,ఎవరైనా ఆ విధంగా ప్రవర్తిస్తే మండల స్థాయి అధికారులు దృష్టికి తీసుకురావాలని తగిన చర్యలు అధికారులు తీసుకుంటారని తెలిపారు.అంతేకాకుండా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రిజర్వేషన్లు కల్పించాడు.కాబట్టే మనం ఇంత స్వేచ్ఛగా ఉన్నామని,కుల,మత వర్ణ,వర్గ విభేదాలు లేకుండా గ్రామంలో ప్రశాంతమైన వాతావరణం అలవర్చుకోవాలని ఆయన కోరారు. గ్రామంలో శాంతియుత వాతావరణం ఏర్పాటు చేసే విధంగా ప్రజా సంఘాలు,దళిత సంఘాలు,సామాజిక సేవ సంఘాలు పనిచేయాలని విజ్ఞప్తి చేశారు.గ్రామంలో మొన్న జరిగిన సంఘటన దురదృష్టకరమని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు మరియు రెవెన్యూ అధికారులు నియోజకవర్గంలో గట్టి చర్యలు చేపట్టాలన్నారు.

**ఎస్సై శ్రీకాంత్ మాట్లాడుతూ,**

గ్రామస్తులంతా చట్టానికి లోబడి జీవించాలని సూచించారు.చట్టాన్ని చేతిలోకి తీసుకుంటే సహించేది లేదని హెచ్చరించారు.మీకు అన్యాయం జరిగినా, వివక్షత పాటించినా ఎవరైనా సరే నేరుగా పోలీసులను సంప్రదించాలని సూచించారు.శాంతిభద్రతలకు విగాథం కలిగిస్తే ఎవరిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. డిప్యూటీ తహసీల్దార్ అజిత్ కుమార్ మాట్లాడుతూ, అంటరానితనం రెండు గ్లాసుల పద్ధతి వంటి కుల వివక్షత పాటించడం నేరమని తెలిపారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దళితులకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నాయని వాటిని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా, సామాజికంగా తో పాటు విద్యాపరంగా అభివృద్ధి సాధించాలని ఆకాంక్షంచారు. అనంతరం మతాలు, కులాలకతీతంగా గ్రామస్తులతో అందరితో కలిపి సహపంక్తి భోజనం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు,రెవిన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, వార్డెన్లు సుజాత,పద్మ, శ్రీనివాసులు,రమేష్, గ్రామపంచాయతీ కార్యదర్శి,జిపిఓ,వార్డు సభ్యులు,అంగన్వాడి కార్యకర్త,ఆశ కార్యకర్త,మాజీ సర్పంచులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ విగ్రహావిష్కరణ ఆపాలి

-మున్సిపాలిటీ నుండి ఎలాంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేస్తున్న మహాత్మా గాంధీ విగ్రవిష్కరణ

కార్యక్రమాన్ని ఆపాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు సిపిఎం,సిపిఐ జిల్లా నాయకులు డిమాండ్

**అలంపూర్ డివిజన్ (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 30:**

అలంపూర్ మున్సిపాలిటీలో గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగుల పై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని రోడ్డుకు అడ్డుగా ఉన్న మెట్లు తొలగించాలని కాంగ్రెస్ నాయకులు సిపిఎం,సిపిఐ పార్టీల ఆధ్వర్యంలో మున్సిపల్ గాంధీ సెంటర్లో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కొంతమంది టిఆర్ఎస్ పార్టీ నాయకులు వారి పేరు ప్రఖ్యాతల కోసం రాజకీయంగా లబ్ధి పొందడం కోసం పాత గాంధీ విగ్రహాన్ని తొలగించి కొత్త విగ్రహం ఏర్పాటు చేస్తున్నారని అన్నారు మున్సిపాలిటీ నుండి నిధులు సమీకరించి కొత్త విగ్రహం ఏర్పాటు చేసే విధంగా చూడాలని ఎలాంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేస్తున్నవిగ్రహావిష్కరణను మున్సిపల్ కమిషనర్ ఆపాలని కోరారు.రోడ్డుకు అడ్డుగా ఉన్న మెట్లు తొలగించేలా సిబ్బందికి ఆదేశాలు కమిషనర్ జారీ చేయాలని మెట్లు తొలగించకపోతే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అన్నారు.విగ్రహాన్ని ధ్వంసం చేయడానికి కారణం అయిన వారిపై కేసు నమోదు చేసి జైలుకు పంపాలని ఫిర్యాదు చేసి రెండు రోజులు గడుస్తున్న ఇప్పటివరకు పోలీసులు కేసు నమోదు చేయకుండా నిర్లక్ష్యంప్రదర్శిస్తున్నారనిఅన్నారు.రాజకీయాలకు తలంగి కమిషనర్ ఇలాంటి చర్యలు తీసుకోకపోవడం సరికాదని జిల్లా కలెక్టర్ ఎస్పీ జోక్యం చేసుకొని విగ్రహావిష్కరణ ఏర్పాట్లు ఆపాలని అక్టోబర్ రెండు న ఎలాంటి గొడవలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలుతీసుకోవాలని కోరారు లేనియెడల అక్టోబర్ 2 న ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.పాలకవర్గం నుండి ఎలాంటి అనుమతి లేకుండా తీర్మానం చేయకుండా విగ్రహం ఏర్పాటు చేస్తుంటే కమిషనర్ ఎందుకు చోద్యం చూస్తున్నారు అని అన్నారు.ఇప్పటికైనా అఖిలపక్ష సమావేశం కమిషనర్ ఏర్పాటు చేసి అందరి అభిప్రాయాలు తీసుకొని సామరక్ష పూర్వకంగా సమస్య పరిష్కారం కోసం ప్రయత్నం చేయాలని కోరారు.నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేష్,మద్దిలేటి,శేఖర్, ఇంతియాజ్,జాన్, ముస్తఫా,నాగన్న, పేతురు,అయ్యన్న, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బి నరసింహతదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలు అరికట్టేందుకు కలిసికట్టుగా కృషిచేయాలి

## - జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్

## - మాదకద్రవ్యాల నియంత్రణకు పటిష్ట చర్యలు

## - జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ పాటిల్

**నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి)**

రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యంగా పోలీస్, రవాణా, ఆర్అండ్బీ,పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ అన్నారు. బుధవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ డాక్టర్. సంగ్రామ్ సింగ్ జి పాటిల్,సబ్ కలెక్టర్ సలోని చాబ్రా,అదనపు కలెక్టర్ దేవసహాయం,అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు తో కలిసి జిల్లా రోడ్ సేఫ్టీ కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాలు సంభవించే ప్రాంతాలను గుర్తించి, ప్రమాదాల నివారణకు తక్షణచర్యలు చేపట్టాలని బ్లాక్ స్పాట్లను గుర్తించి అక్కడ అవసరమైన రోడ్డు భద్రతా చర్యలు చేపట్టడంతో పాటు హెచ్చరిక బోర్డులు,రంబుల్ స్ట్రిప్స్,రోడ్ మార్కింగ్స్ ఇతర సదుపాయాలను ఏర్పాటు చేయాలని,ప్రధాన రహదారులపై వేగ నియంత్రణ,ట్రాఫిక్ నిబంధన అమలు, వాహనాల తనిఖీలను పటిష్టంగా చేపట్టాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం, హెల్మెట్,సీటు బెల్ట్ వినియోగించకపోవడం వంటి కారణాలతో జరిగే ప్రమాదాలపట్ల ప్రత్యేక దృష్టినిరించాలని, పాఠశాల ,కళాశాలల విద్యార్థులు,వాహనదారులకు,రోడ్డు భద్రతపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి,ప్రమాదాలు జరిగిన ప్రాంతాలను పరిశీలించి,ప్రమాదాలకు దారితీసిన కారణాలను విశ్లేషించి, ప్రమాదాలు పునరావృతం కాకుండా శాశ్వత చర్యలు చేపట్టాలన్నారు.




జిల్లా లోని రహదారుల ఆక్రమణలను తొలగించి,రోడ్డు భద్రత పనులను 50 రోజుల్లోగా పూర్తి చేస్తామని ఆర్అండ్బీ ఈఈ కలెక్టర్కు తెలుపగా స్పందించిన కలెక్టర్ రహదారులకు ఇరువైపుల ఉన్న అక్రమ నిర్మాణాలను గుర్తించి తొలగించాలని,ముఖ్యంగా బిజినపల్లి మండలంలో రహదారికి ఇరువైపులా ఉన్న ఆక్రమణలను తొలగించి,వాహనదారులు, ప్రజలకు సురక్షితమైన,సౌకర్యవంతమైన రాకపోకలకు వీలు కల్పించాలని,అదే విధంగా జిల్లా వ్యాప్తంగా రహదారులపై ఉన్న ఆక్రమణలను తొలగించి,ట్రాఫిక్కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని,నాగర్కర్నూల్-బిజినపల్లి మార్గమ ధ్యంలో నిర్మిస్తున్న నూతన బ్రిడ్జి వద్ద రాత్రి వేళల్లో ప్రమాదాలుజరిగే అవకాశమున్నందున ముందస్తు రక్షణ చర్యలు చేపట్టి,బ్రిడ్జి నిర్మాణ ప్రాంతంలో హెచ్చరిక బోర్డులు, రిఫ్లెక్టర్లు, బారికేడ్లను ఏర్పాటు చేసి వాహనదారులకు స్పష్టంగా కనిపించేలా చర్యలు తీసుకోవాలని,ప్రజల ప్రాణాలను కాపాడటమే రోడ్డు భద్రత



చర్యల ప్రధాన ఉద్దేశమని,ప్రతిశాఖ తన పరిధిలోని బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ సమన్వయంతో పనిచేసినప్పుడే రోడ్డు ప్రమాదాలను తగ్గించగలమని కలెక్టర్ తెలిపారు. -ప్రమాదాల నివారణకు కఠిన చర్యలు -జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ యంత్రాంగం కఠినచర్యలు తీసుకుంటుందని,ముఖ్యంగా ప్రమాదాలు జరక్కుండా ఎక్కడికక్కడ తనిఖీలు ముమ్మరం చేస్తూ వాహనదారులకు అవగాహనతో పాటు అవసరమైన కఠినచర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ పాటిల్ అన్నారు. ముఖ్యంగా ప్రమాదాలు జరిగే ప్రదేశాలలో అవసరమైన చర్యలను తీసుకొని ప్రమాదాలకు నివారణ చర్యలతో పాటు అవగాహన కార్యక్రమాలను సైతం పోలీస్ శాఖ నుండి నిర్వహిస్తున్నామని, అన్ని శాఖల సమన్వయంతో పనిచేసి జిల్లాలో రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

# పశువుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ వహించాలి

## - పశువుల వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలి

## - జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్

**నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి)**

నాగర్కర్నూల్ నియోజకవర్గ పరిధిలోని బిజినపల్లి మండల పరిధిలోని నందివడ్డేమాన్ గ్రామములోని ప్రాథమిక పశు వైద్య కేంద్రములో కొనసాగుతున్న ఫెర్టిలిటీ క్యాంప్,కృత్రిమ గర్భధారణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ బుధవారం పరిశీలించి క్యాంప్లో పశువులకు అందిస్తున్న వైద్య సేవలను స్వయంగా పరిశీలించి పశు వైద్యులు,సిబ్బందిని కార్యక్రమనిర్వహణకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకుని,పశువుల సంతానోత్పత్తి సామర్థ్యాన్ని పెంచేందుకు చేపడుతున్న కృత్రిమ గర్భధారణ కార్యక్రమ అమలు తీరును కలెపరిశీలించారు. గ్రామంలోని పశు పోషక రైతులకు ఈ కార్యక్రమం ద్వారా అందుతున్న సేవలు,కృత్రిమ గర్భధారణ చేయించుకున్న పశువుల వివరాలు,సంతానోత్పత్తికి సంబంధించిన అంశాలపై పశువైద్యులను అడిగి తెలుసుకుని పశువులకు అందిస్తున్న వ్యాధి నిరోధక టీకాలపై కలెక్టర్ ప్రత్యేకంగా ఆరా తీసి ముద్ద చర్మ వ్యాధి,జబ్బ వ్యాధి,గొంతువాపు తదితర వ్యాధుల నివారణకు పశువులకు టీకాలు అందుతున్నాయా,ఎంతమంది పశువులకు టీకాలు వేశారు, ఇంకా ఎన్ని పశువులకు టీకాలు వేయాల్సి ఉంది అనే వివరాలను పశువైద్యులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో పశువుల సంఖ్య,నమోదైన పశువుల వివరాలు, పశువుల ఆరోగ్యపరిస్థితి, వ్యాధుల వ్యాప్తి నివారణకుతీసుకుంటున్న చర్యలు,పశువులకు వ్యాధులు సోకినప్పుడు వెంటనే గుర్తించి సకాలంలో వైద్య సేవలు అందించాలని,వ్యాధులు వ్యాప్తిచెందకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత పశువైద్య సిబ్బందికి సూచించారు. అనంతరం పశువైద్య కేంద్రానికి వచ్చిన రైతులు,పశు పోషకులతో జిల్లా కలెక్టర్ నేరుగా మాట్లాడి పశువులకు వైద్య సేవలు ఎలా అందుతున్నాయి,అవసరమైన సమయంలో పశువైద్యులు అందుబాటులో ఉంటున్నారా,టీకాలు సకాలంలో వేస్తున్నారా,కృత్రిమ గర్భధారణ సేవలు అందుతున్నాయా వంటి అంశాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. పశువుల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పశువులకు ఏదైనా అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే సమీపంలోని పశు వైద్య కేంద్రాన్ని సంప్రదించాలని తెలిపారు. పశుసంపద అనేది రైతుల జీవనోపాధికి ముఖ్యమైన ఆధారమని,పశువుల ఆరోగ్యం మెరుగ్గా ఉన్నప్పుడే పశుపోషక రైతులకు ఆర్థిక ప్రయోజనం చేకూరుతుందని,పశువులకు అవసరమైన టీకాలను సకాలంలో అందించడం ద్వారా వివిధ అంటువ్యాధులను నియంత్రించవచ్చని,గ్రామాల్లో పశువుల ఆరోగ్య పరిస్థితిని నిరంత పర్యవేక్షిస్తూ,వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే అవసర మైన వైద్య సేవలు అందించాలని పశు వైద్య సిబ్బందికి సూచించారు. కృత్రిమ గర్భధారణ ద్వారా పశువుల సంతానోత్పత్తి సామర్థ్యాన్ని మెరుగుపరచడం డంతో పాటు నాణ్యమైన పశుసంపద అభివృద్ధికి అవకాశం ఉంటుందని,అర్హత కలిగిన పశువులకు కృత్రిమ గర్భధారణ సేవలు సకాలంలో అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలోని పశువుల పూర్తి వివరాలను నమోదు చేసుకోవడంతో పాటు పశువులకు వేసిన టీకాలు,అందించిన వైద్య సేవలు,కృత్రిమ గర్భధారణ తదితర వివరాలను పద్ధతిగా నమోదుచేయాలని,పశువైద్య కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. కలెక్టర్ వెంట బిజినపల్లి తాహసిల్దార్ మునీరుద్దీన్, ఎంపీడీవో, నందివడ్డేమాన్ గ్రామం సర్పంచ్ తిప్పిరెడ్డి సుగుణమ్మ,ఉప సర్పంచ్ చింతల నాగ రాజు,వార్డు సభ్యులు,పశుసంవర్ధకశాఖ అధికారులు, పశువైద్యులు,సిబ్బంది,రైతులు ఉన్నారు.

# మట్టి లోంచి..... మైదానం వరకు!!!!

## - వాలీ బాల్ టోర్నీ లో ప్రతభ కనబర్చిన జులపల్లి ప్రభుత్వ పాఠశాల బాలికలు.

**మహమ్మదాబాద్ సెప్టెంబర్ 30 ప్రజా జ్యోతి**

మహబూబ్నగర్ స్టేడియంలో 70వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ 14 అండర్ 17 బాలికల టోర్నమెంట్, ఎంపికలో మహమ్మదాబాద్ మండలం జూలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచారు మహమ్మదాబాద్ మండల స్థాయి జట్టుకు నాయకత్వం వహించి ద్వితీయ స్థానంలో నిలిచారు అండర్ 14 జిల్లా జట్టుకు గొల్ల సువర్ణ అండర్ 17 జిల్లా జట్టుకు జోగు అంజలి ఎంపికయ్యారు గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థినిలు జిల్లా జట్టుకు ఎంపిక కావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు వ్యవసాయ కుటుంబాల నుంచి వచ్చిన విద్యార్థినులు జిల్లా స్థాయికి ఎంపిక కావడం గ్రామానికి గర్వకారణమని మునుముందు జిల్లా స్థాయిలోనే కాక రాష్ట్రస్థాయిలో క్రీడల్లో పాల్గొని పాఠశాలకు మరియు గ్రామానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాబ్య నాయక్ వ్యాయామ ఉపాధ్యాయుడు రాంచందర్ మరియు ఉపాధ్యాయ బృందం క్రీడలకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు.





# మాదకద్రవ్యాలు అరికట్టేందుకు కలిసికట్టుగా కృషిచేయాలి

## - జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్

## - మాదకద్రవ్యాల నియంత్రణకు పటిష్ఠ చర్యలు

## - జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ పాటిల్






**నాగర్ కర్నూల్ :: సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి)**

మాదకద్రవ్యాల వినియోగం,రవాణా నియంత్రణ కు తీసుకోవాల్సిన చర్యలపై ఎస్పీ డాక్టర్.సంగ్రామ్‌సింగ్ జీ పాటిల్ అచ్చంపేట సబ్ కలెక్టర్ చాబ్రా,.జిల్లా అటవీ శాఖ అధికారి రేవంత్ చంద్ర, అదనపు కలెక్టర్ దేవసహాయం,అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు తదితరులతో జిల్లా కలెక్టర్ సమీక్షించి జిల్లాలో డ్రగ్స్ అక్రమ రవాణా,మాదకద్రవ్యాల అక్రమ సాగు,గంజాయి ఇతర మాదకపంటల సాగును గుర్తించి అరికట్టేందుకు చేపడుతున్న చర్యలు,అంతర్రాష్ట్ర డ్రగ్స్ కేసుల దర్యాప్తు సంబంధిత కేసుల దర్యాప్తు స్థితి,అక్రమ రవాణా నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు,మాదక పంటల నిర్మూలన,అంతర్రాష్ట్ర సమన్వయం,మాదకద్రవ్యాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యల పై అధికారులు అభిప్రాయాల్ని వెల్లడించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత్‌కేశవ్ పాటిల్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా మాదకద్రవ్యాల వినియోగం,రవాణాను అరికట్టేందుకు యాక్షన్ ప్లాన్ రూపొందించి,అన్ని ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలు,కళాశాలల్లో వెంటనే యాంటీడ్రగ్ కమిటీలను ఏర్పాటు చేయాలని,మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపట్ల ప్రజలకు,విద్యార్థులకు,అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పాఠశాలలకు 100 అడుగుల పరిధిలో గుట్కా, సిగరెట్ ,మత్తు పదార్థాలు విక్రయించకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, పాఠశాలల పరిసరాల్లో పాన్ షాపులపై ప్రత్యేక నిఘా ఉంచాలని, మాదకద్రవ్యాల నిర్మూలనకు సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయాలని,యువత డ్రగ్స్ బారిన పడకుండా అవసరమైన చర్యలను పటిష్టంగా చేపట్టి మాదకద్రవ్యాలలేని సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

–మాదకద్రవ్యాల నియంత్రణకు పటిష్ఠ చర్యలు

–జిల్లా ఎస్పీ డాక్టర్.సంగ్రామ్ సింగ్ జీ పాటిల్

జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు పోలీస్ శాఖ పటిష్టమైన చర్యలు చేపడుతోందని, గంజాయి రవాణాను గుర్తించి అధి కారులు సమన్వయంతో పనిచేస్తే గంజాయి రవాణా, వినియోగాన్ని సమర్థవంతంగా నియంత్రించవచ్చని, యువత డ్రగ్స్ కు దూరంగా ఉండేలా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలతో పాటు నియంత్రణ చర్యలను వేగవంతం చేస్తున్నామని, మాదకద్రవ్యాల వల్ల యువత భవిష్యత్తు దెబ్బతినే ప్రమాదం ఉందని, వాటి నివారణలో వివిధశాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని,ప్రతి ఒక్కరూ బాధ్యతగాభాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో పోలీస్,అటవీ,విద్య,వైద్య,సాంఘిక సంక్షేమ,వ్యవసాయ,డ్రగ్స్ కంట్రోల్,ఎక్సైజ్ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# 37 ఏళ్ల పోలీసు సేవలకు ఘన వీడ్కోలు

## - పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులకు ఘన సన్మానం

## - ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో సేవలు అభినందనీయం: ఎస్పీ జానకి

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి బ్యూరో):**

మూడు దశాబ్దాలకు పైగా పోలీస్ శాఖలో అంకితభావంతో విధులు నిర్వహించి, ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో విశిష్ట సేవలందించిన ఇద్దరు పోలీసు అధికారులు పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ వారిని ఘనంగా సన్మానించి, వారి సేవలను అభినందించారు. పోలీస్ శాఖలో ఎస్సై , సిసిఎస్ గా పనిచేసిన సీహెచ్. రాజేంద్ర సుధీర్ కుమార్, ఏ ఆర్ ఎస్సై, డి ఏ ఆర్ గా విధులు నిర్వహించిన వై. దామోదర్ 37 సంవత్సరాల సుదీర్ఘ సేవల అనంతరం పదవీ విరమణ పొందారు. ఎస్పీ చాంబర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్పీ దరావత్ జానకి వారిని శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు.పోలీస్ శాఖలో సుదీర్ఘకాలం విధులు నిర్వహిస్తూ ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు వారు అందించిన సేవలు అభినందనీయమని ఎస్పీ పేర్కొన్నారు. విధి నిర్వహణలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ ఇన్నేళ్లపాటు శాఖకు సేవలందించడం ప్రశంసనీయమన్నారు. పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ, వారి భవిష్యత్ జీవితం ఆనందమయంగా సాగాలని ఎస్పీ జానకి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎన్.బి. రత్నం, ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, ఏఓ రుక్మిణి భాయ్, ఆర్ఐలు కృష్ణయ్య, నగేష్, ఎస్పీ సీసీ రామ్‌రెడ్డి, ఆఫీస్ సూపరింటెండెంట్లు మధు, బాలరాజు, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్యారసాని సురేష్తో పాటు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది, పదవీ విరమణ పొందిన అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# కాబోయే వైద్యులు క్రమశిక్షణ, మానవతా విలువలతో విద్యను అభ్యసించాలి: ఎస్పీ జానకి

## - సీనియర్లుజూనియర్ల మధ్య గౌరవం, స్నేహం, మార్గదర్శకత్వం ఉండాలి

## - ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు.. మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం







**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి బ్యూరో):**

వైద్య వృత్తిలోకి అడుగుపెట్టబోతున్న విద్యార్థులు కేవలం విద్యలోనే కాకుండా క్రమశిక్షణ, మానవతా విలువలు, బాధ్యతాయుత ప్రవర్తన లోనూ ఉన్నతంగా ఎదగాలని జిల్లా ఎస్పీ దరావత్ జానకి సూచించారు. బుధవారం ప్రభుత్వ వైద్య కళాశాలలో నిర్వహించిన యాంటీ ర్యాగింగ్, మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమంలో ఆమె విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. "మీరు కేవలం విద్యార్థులు కాదు.. రేపటి వైద్యులు. సమాజంలో అత్యంత గౌరవం, బాధ్యత కలిగిన వృత్తిలోకి అడుగుపెట్టబోతున్నారు. అందుకే ఇప్పటి నుంచే క్రమశిక్షణ, మానవతా విలువలు, సేవా భావాన్ని అలవర్చుకోవాలి" అని ఎస్పీ పేర్కొన్నారు.

**సీనియర్లు మార్గదర్శకులు.. జూనియర్లు సహచరులు:**

సీనియర్, జూనియర్ విద్యార్థుల మధ్య స్నేహపూర్వక వాతావరణం ఉండాలని ఎస్పీ సూచించారు. సీనియర్ల అనుభవం జూనియర్లకు విద్యాపరంగా, కళాశాల సమస్యల పరిష్కారంలో ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. సీనియర్లు జూనియర్లకు స్నేహితులుగా, మార్గదర్శకులుగా వ్యవహరించాలని కోరారు. అయితే పరిచయం పేరుతో విద్యార్థిని అవమానించడం, భయపెట్టడం, మానసికంగా లేదా శారీరకంగా వేధించడం, గౌరవానికి భంగం కలిగించడం ర్యాగింగ్ పరిధిలోకి వస్తుందని స్పష్టం చేశారు."గౌరవం పరస్పరం ఉండాలి.. స్నేహం పరస్పరం పెరగాలి.. జ్ఞానం పరస్పరం పంచుకోవాలి" అనే స్ఫూర్తితో విద్యార్థులు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

**ర్యాగింగ్ చేస్తే కఠిన చర్యలు:**

ర్యాగింగ్ పేరుతో ఎవరినైనా వేధించడం, అవమానించడం లేదా ఇబ్బందులకు గురిచేయడం చట్టవిరుద్ధమని ఎస్పీ హెచ్చరించారు. ఇలాంటి చర్యలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఎవరైనా ర్యాగింగ్‌కు గురైతే భయపడకుండా కళాశాల యాజమాన్యానికి లేదా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

**డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి :**

విద్యార్థులు మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని ఎస్పీ పిలుపునిచ్చారు. డ్రగ్స్ ప్రభావం విద్యార్థుల ఆరోగ్యం, చదువు, కుటుంబం, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిపారు. మాదకద్రవ్యాలను వినియోగించడం, విక్రయించడం లేదా సరఫరా చేయడం వంటి కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థులు స్వయంగా డ్రగ్స్‌కు దూరంగా ఉండటంతో పాటు తమ స్నేహితులను కూడా వాటి బారిన పడకుండా చైతన్యపరచాలని కోరారు.

**ఎస్పీ సందేశం :**

"సీనియర్ల అనుభవాన్ని గౌరవించండి.. జూనియర్లను ప్రేమగా, స్నేహపూర్వకంగా నడిపించండి. ఒకరినొకరు గౌరవించుకుంటూ మంచి వాతావరణంలో విద్యను అభ్యసిస్తే కళాశాల జీవితం మరింత ఆనందంగా, విజయవంతంగా ఉంటుంది. ర్యాగింగ్‌కు దూరంగా ఉండండి.. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండండి.. మీ లక్ష్యంపై దృష్టి పెట్టండి."ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల డైరెక్టర్ డాక్టర్ రమేష్, అకడమిక్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కిరణ్మయి, అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మి, అసిస్టెంట్ డైరెక్టర్ నెహ్రూ, ఎన్ఎంసీ సమన్వయకర్త డాక్టర్ శ్రీకాంత్, డబ్ల్యూ పీఎస్ ఇన్‌స్పెక్టర్ కృష్ణయ్య, మహబూబ్‌నగర్ రూరల్ ఎస్ఐ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నాగర్ కర్నూల్ హజ్ సొసైటీ సేవలు అభినందనీయం

## -నాగర్ కర్నూల్ హజ్ సొసైటీకి రాష్ట్రంలో గుర్తింపు

## -హజ్ యాత్రికులకు సేవలు అందిస్తున్న వారికి గుర్తింపు ఇస్తాం

## -హజ్ సొసైటీ రాష్ట్ర సభ్యుడు డా.అజహర్ అలీ



**నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి)**

నాగర్ కర్నూల్ జిల్లా హజ్ సొసైటీ సేవలు అభినందనీయమని రాష్ట్ర హజ్ సొసైటీ సభ్యులు డాక్టర్. అజ్హర్ అలీ ప్రశంశించారు.ఓ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రానికి వచ్చిన ఆయన నాగర్ కర్నూల్ జిల్లాకేంద్రంలోని జిల్లా హజ్ సొసైటీ కార్యాలయాన్ని బుధవారం సాయంత్రం సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా హజ్ సొసైటీ అధ్యక్షుడు షేఖ్ ఫరీద్ అహ్మద్ ఇతర కమిటీసభ్యులు అజహార్ అలీకి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్టేట్ హజ్ సొసైటీ సభ్యులు అజ్హర్ అలీ మాట్లాడుతూ స్టేట్ హజ్ సొసైటీలో నాగర్ కర్నూల్ హజ్ సొసైటీకి మంచి పేరు ఉందని,హజ్ యాత్రికులకు సేవలు అందించడంలో నాగర్ కర్నూల్ జిల్లా హజ్ సొసైటీ సభ్యులు నిబద్ధతతో పనిచేస్తూ హజ్ యాత్రికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని కార్యక్రమాలను చూసుకోవడం అభినందనీయమని,స్టేట్ హజ్ సొసైటీ వారు ఏ సమాచారం కోరిన వెంటనే స్పందించడం అభినందనీయమని స్టేట్ హజ్ సొసైటీ ద్వారా హజ్యాత్రకు వెళ్లే సమయంలో జిల్లా నుంచి ఐదుగురు సొసైటీ సభ్యులకు తమ జిల్లా నుంచి వెళ్లే వారికి సేవలు అందించడానికి ఐ.డి కార్డులను జారీ చేయాలని కోరగా హజ్ యాత్ర ప్రారంభంనాటి నుంచి రాష్ట్రం నుంచి యాత్రికులు అందరూ వెళ్లే చివరి ఫ్లైట్ వరకు ఉపయోగపడేలా ఐడి కార్డులు జారీచేస్తామని అన్నారు. జిల్లా కార్యలయాన్ని సందర్శించి కమిటీ సభ్యులను కలవడం తనకు ఎంతో ఆనందంగా ఉందని డాక్టర్ అజహర్ అలీ అన్నారు.ఈ సమావేశంలో సొసైటీ కార్యదర్శి మహమ్మద్ ఇబ్రహీం,ఉపాధ్యక్షుడు అబ్దుల్ హాఖ్, మహమ్మద్ ముస్తాఖ్ అహ్మద్,ట్రెజరర్ మౌలాపీరా తో పాటు సభ్యులు సయ్యద్ తాహెరుద్దీన్,మహమ్మద్ పాషా,మహమ్మద్ ఏజాజ్ నక్షబంది,మొహమ్మద్ నియామతుల్లా షరీఫ్,ప్రచార కార్యదర్శినూరుల్ హాఖ్,సయ్యద్ రబ్బాని పాల్గొన్నారు.

# ట్రాఫిక్ విధుల్లో అప్రమత్తతే కీలకం

## - ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో వార్షిక తనిఖీ నిర్వహించిన ఎస్పీ జానకి

## - రికార్డులు పక్కాగా.. పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి

## - ప్రజలకు మెరుగైన సేవలు.. రోడ్డు భద్రతకు అధిక ప్రాధాన్యం








**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి బ్యూరో):**

విధి నిర్వహణలో అప్రమత్తతతో పాటు రోడ్డు భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా ఎస్పీ దరావత్ జానకి ట్రాఫిక్ పోలీసు సిబ్బందికి సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా బుధవారం ఆమె జిల్లా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని జనరల్ డైరీ, కేసు రికార్డులు, ట్రాఫిక్ ఉల్లంఘనల వివరాలు, పెండింగ్ కేసులు, చలాన్ల రికార్డులు, వాహన తనిఖీల వివరాలు, రోడ్డు ప్రమాదాల సమాచారం, కోర్టు కేసుల రికార్డులు, సిబ్బంది విధుల కేటాయింపు, బీట్ డ్యూటీ వివరాలను ఎస్పీ పరిశీలించారు. రికార్డులను ఎప్పటికప్పుడు నిబంధనల ప్రకారం, క్రమబద్ధంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. పెండింగ్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.

**ట్రాఫిక్ నియంత్రణపై సమీక్ష:**

ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు, రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ ఉల్లంఘనలపై చర్యలు, వాహన తనిఖీలు, ప్రధాన కూడళ్ల వద్ద ట్రాఫిక్ నిర్వహణ, రద్దీ సమయాల్లో సిబ్బంది విధుల నిర్వహణ తదితర అంశాలపై ఎస్పీ అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడంతో పాటు ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.

**సిబ్బంది సమస్యలపై ఆరా**

అనంతరం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బందితో ఎస్పీ మాట్లాడారు. ఒక్కొక్కరిని పరిచయం చేసుకుని వారి విధులు, బాధ్యతలు, విధి నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు. "విధుల నిర్వహణలో ఏవైనా సమస్యలు లేదా ఇబ్బందులు ఉంటే నా దృష్టికి తీసుకురండి. వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాం" అని సిబ్బందికి భరోసా ఇచ్చారు. అవసరమైనప్పుడు ఎలాంటి సంకోచం లేకుండా ఎస్పీ కార్యాలయానికి వచ్చి సమస్యలను తన దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు.

**సిబ్బంది ఆరోగ్యంపైనా శ్రద్ధ**

ట్రాఫిక్ విధుల్లో నిరంతరం వాహనాల రాకపోకల మధ్య పనిచేయాల్సి రావడంతో సిబ్బంది వాయు కాలుష్యం, దుమ్ము, పొగ తదితర ప్రభావాలకు గురయ్యే అవకాశం ఉందని ఎస్పీ పేర్కొన్నారు. విధి నిర్వహణ ఎంత ముఖ్యమో.. ఆరోగ్య పరిరక్షణ కూడా అంతే ముఖ్యమని చెబుతూ, సిబ్బంది తమ ఆరోగ్యంపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు మెరుగైన ట్రాఫిక్ సేవలు అందించడం, ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించడం, రోడ్డు ప్రమాదాల నివారణ, రోడ్డు భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడం, విధి నిర్వహణలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని అధికారులకు, సిబ్బందికి ఎస్పీ సూచించారు. ఈ వార్షిక తనిఖీలో డీఎస్పీ రమణారెడ్డి, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేందర్‌రెడ్డి, సబ్-ఇన్‌స్పెక్టర్లు, ఏఎస్ఐలు, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడి చదవాలి

## - భూత్పూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ ఆకస్మిక తనిఖీ

## - పాఠశాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి.. విద్యార్థుల విద్యా ప్రగతిపై ఆరా

**మహబూబ్ నగర్, సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి బ్యూరో):**

విద్యార్థులు చిన్ననాటి నుంచే జీవితంలో నిర్దిష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుని, వాటిని సాధించేందుకు క్రమశిక్షణతో కష్టపడి చదవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ సూచించారు. చదువుతో పాటు సమయపాలన, క్రమశిక్షణను అలవర్చుకుంటే ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవచ్చని అన్నారు. బుధవారం భూత్పూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో కొనసాగుతున్న పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించి, పరిశుభ్రతకు తీసుకుంటున్న చర్యలను క్షుణ్ణంగా పరిశీలించారు.

**విద్యార్థులతో ముఖాముఖి:**

అనంతరం తరగతి గదులను సందర్శించిన అదనపు కలెక్టర్ విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడారు. వారి చదువు, విద్యా పురోగతి, పాఠశాలలో అందుతున్న విద్యా సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాఠ్యాంశాలపై విద్యార్థులకు ఉన్న అవగాహనను స్వయంగా పరిశీలించారు. విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా చదువుపై దృష్టి సారించాలని, సరైన ప్రణాళికతో ముందుకు సాగితే అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చని సూచించారు. కష్టపడి చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు.

**పరిశుభ్రతపై నిరంతర పర్యవేక్షణ:**

పాఠశాల పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని అదనపు కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా పారిశుధ్య చర్యలను నిరంతరం పర్యవేక్షించాలని ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, పరిశుభ్రమైన వాతావరణం కల్పించడంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# మత్తు పదార్థాల నివారణకు సమష్టి కృషి

## - విద్యార్థులు, యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా నిరంతర అవగాహన

## - విద్యాసంస్థల పరిసరాల్లో విక్రయాలపై నిఘా పెంచాలి

## - ఎన్‌హెచ్44పై ప్రత్యేక నిఘా.. శాఖల మధ్య సమన్వయంతో చర్యలు: కలెక్టర్ ఖుష్బూ గుప్తా

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి బ్యూరో):** మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకు అధికార యంత్రాంగం, పోలీస్ శాఖ, విద్యాసంస్థల యాజమాన్యాలు, కళాశాలల ప్రతినిధులు సమష్టి బాధ్యతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అన్నారు. విద్యార్థులు, యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మాదకద్రవ్యాల నివారణపై జిల్లా అధికారులు, కళాశాలల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ ఖుష్బూ గుప్తా, జిల్లా ఎస్పీ దరావత్ జానకితో కలిసి పాల్గొన్నారు. జిల్లాలో మత్తు పదార్థాల వినియోగం నివారణకు చేపడుతున్న చర్యలు, విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న కార్యక్రమాలపై సమీక్షించారు.

### విద్యార్థుల భవిష్యత్తే లక్ష్యంగా అవగాహన

విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా కళాశాలల యాజమాన్యాలు, ప్రిన్సిపాళ్లు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, ఆరోగ్యంపై ప్రభావం, భవిష్యత్తులో ఎదురయ్యే పరిణామాలు, చట్టపరమైన చర్యలపై విద్యార్థులకు స్పష్టమైన అవగాహన కల్పించాలని అన్నారు.

### విద్యాసంస్థల పరిసరాల్లో నిఘా

పాఠశాలలు, కళాశాలలు, ఇతర విద్యాసంస్థల పరిసరాల్లో మత్తు పదార్థాల వినియోగం లేదా విక్రయానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఎస్పీ జానకి సూచించారు. విద్యార్థుల భవిష్యత్తును కాపాడేందుకు పోలీసులు, విద్యాశాఖ అధికారులు, కళాశాలల యాజమాన్యాలు సమన్వయంతో పనిచేయాలని ఆమె అన్నారు. అన్ని కళాశాలల్లో మాదకద్రవ్యాల నివారణపై అవగాహన పోస్టర్లు ఏర్పాటు చేసి, విద్యార్థులకు అవసరమైన సమాచారాన్ని అందించాలని సూచించారు. ఇప్పటికే పలు కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కళాశాలల ప్రతినిధులు సమావేశంలో తెలిపారు.

### ప్రొఫెషనల్ కళాశాలల్లో ప్రత్యేక అవగాహన:

మెడికల్, ఇంజినీరింగ్, యూనివర్సిటీలు, ఇతర ప్రొఫెషనల్ కళాశాలల్లో నిర్వహించే ఇండక్షన్ కార్యక్రమాల్లోనే మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలు, చట్టపరమైన పరిణామాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలను గుర్తించి వారికి అవసరమైన మార్గదర్శకత్వం అందించే విధంగా విద్యాసంస్థలు చొరవ చూపాలని అన్నారు.



### ఎన్‌హెచ్44పై ప్రత్యేక నిఘా:

జాతీయ రహదారులపై, ముఖ్యంగా ఎన్‌హెచ్44 పరిధిలోని బాలానగర్ తదితర ప్రాంతాల్లో మత్తు పదార్థాల అక్రమ రవాణా, వినియోగాన్ని అరికట్టేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ అక్రమ రవాణా, వినియోగాన్ని నిరోధించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎ. నిర్మల, అదనపు ఎస్పీ ఎన్.బి. రత్నం, మున్సిపల్ కమిషనర్ రామానుజుల రెడ్డి, విద్యాశాఖ, వైద్య ఆరోగ్యశాఖ, ఎక్సైజ్ శాఖ అధికారులు, వివిధ విద్యాసంస్థల ప్రతినిధులు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నల్లమల్ల అటవీ గ్రామాల 'రీ హ్యాబిటేషన్ కి' పకడ్బందీ చర్యలు

## - 257 కుటుంబాలకు 250 గజాల ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ

## - 160 కుటుంబాలు రూ.15 లక్షల పునరావాస ప్యాకేజీని స్వీకరించారు

## - జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్

**నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి బ్యూరో)** నాగర్ కర్నూల్ జిల్లా నల్లమల్ల అటవీ ప్రాంతంలోని టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ కోర్ ఏరియాలో నివసిస్తున్న కుటుంబాల స్వచ్ఛంద గ్రామాల ప్రజల పునరావాస ప్రక్రియలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన చర్యల్లో భాగంగా 257 కుటుంబాలకు గాను 36 మంది లబ్ధిదారులకు నేడు ఇళ్ల స్థలాల పట్టాలను పంపిణీ కార్యక్రమాన్ని నాగర్ కర్నూల్ కలెక్టరేట్లో బుధవారం జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్, డీఎఫ్ఓ రేవంత్ చంద్ర చేతుల మీదుగా పంపిణీ చేశారు. అమ్రాబాద్ మండల పరిధిలోని సార్లపల్లి, కుడిచింతలపల్లి, తాటిగుండాల, కొల్లంపెంట గ్రామాలకు చెందిన పునరావాస లబ్ధిదారులకు కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని పెదకొత్తపల్లి మండలం బాచారం సమీపంలో ఏర్పాటు చేసిన పునరావాస ప్రాంతంలో 250 గజాల చొప్పున ఇళ్ల స్థలాల పట్టాలను జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ జిల్లా అటవీ శాఖ అధికారి రేవంత్ చంద్ర లతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. నల్లమల్ల అటవీ ప్రాంతంలోని పునరావాస ప్రక్రియలో భాగంగా స్వచ్ఛంద తరలి వెళ్లేందుకు సిద్ధమైన గ్రామాల ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు, సురక్షితమైన నివాస వసతి కల్పించాలనే ఉద్దేశంతో పునరావాస ప్రక్రియను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. పునరావాస ప్రక్రియలో



భాగంగా మొత్తం 417 కుటుంబాలకు ప్రభుత్వం నిర్దేశించిన ప్యాకేజీని అందుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. మొత్తం 417 కుటుంబాల్లో 257 కుటుంబాలకు 250 గజాల చొప్పున ఇళ్ల స్థలాల పట్టాలను పంపిణీ చేసినట్లు మిగిలిన 160 కుటుంబాలు రూ.15 లక్షల పునరావాస ప్యాకేజీని స్వీకరించినట్టు తెలిపారు. పునరావాస ప్రాంతంలో లబ్ధిదారులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, తాగునీరు, విద్యుత్, రహదారులు తదితర వసతులు అందుబాటులో ఉండేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. పునరావాసం పొందుతున్న కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు కూడా అర్హత మేరకు అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని. ఆదేశించారు



పునరావాస ప్రక్రియలో లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న పునరావాస సదుపాయాలను సద్వినియోగం చేసుకుని కొత్త ప్రాంతంలో స్థిరపడుతూ తమ పిల్లల విద్య, కుటుంబ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిఎఫ్ఓ రేవంత్ చంద్ర, సంబంధిత రెవెన్యూ, అటవీ, పంచాయతీరాజ్, సంక్షేమ శాఖల అధికారులు, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, పునరావాస లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# భూముల రీసర్వేకు రంగం సిద్ధం

## - ఆధునిక రోవర్ సాంకేతికతతో ఖచ్చితమైన కొలతలు
## - హద్దుల నిర్ధారణ తర్వాత భూ యజమానులకు ఎల్‌పీఎం
## - రీసర్వేకు గ్రామస్తులు సహకరించాలి: అదనపు కలెక్టర్ హరిప్రియ

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి బ్యూరో):**

భూముల హద్దులు, రెవెన్యూ రికార్డుల్లో స్పష్టత తీసుకురావడమే లక్ష్యంగా జమిస్తాపూర్ గ్రామంలో చేపట్టనున్న భూముల రీసర్వే ప్రక్రియకు అధికారులు శ్రీకారం చుట్టారు. రీసర్వేలో ఆధునిక రోవర్ సర్వే సాంకేతికతను వినియోగించి భూములను ఖచ్చితంగా కొలిచి, సరిహద్దులను నిర్ధారించనున్నట్లు రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ తెలిపారు. మహబూబ్‌నగర్ రూరల్ మండలం జమిస్తాపూర్ గ్రామంలో బుధవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొని రీసర్వే ప్రక్రియపై గ్రామస్తులకు వివరించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఎంపిక చేసిన గ్రామాల్లో రీసర్వే చేపడుతున్నామని తెలిపారు.

**ఆధునిక సాంకేతికతతో భూముల కొలతలు**

ఇప్పటికే చెరువులు, కుంటలు, గ్రామకంఠం, ప్రభుత్వ భూములు, ఆబాది ప్రాంతాల్లో రీసర్వే నిర్వహించినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం పట్టా భూముల రీసర్వే ప్రక్రియపై గ్రామస్తులకు అవగాహన కల్పించేందుకు గ్రామసభ నిర్వహించినట్లు చెప్పారు. రీసర్వేలో భాగంగా ఆధునిక రోవర్ సర్వే సాంకేతికత ద్వారా భూములను ఖచ్చితంగా కొలిచి, ఆయా భూముల హద్దులను నిర్ధారించనున్నట్లు వివరించారు.

**భూ యజమానులకు ల్యాండ్ పార్సిల్ మ్యాప్**

రీసర్వే పూర్తయిన అనంతరం భూముల సరిహద్దులను స్పష్టంగా గుర్తించి, భూ యజమానులకు ల్యాండ్ పార్సిల్ మ్యాప్ అందజేస్తామని హరిప్రియ తెలిపారు. భూముల హద్దులు, రెవెన్యూ రికార్డులకు సంబంధించి భవిష్యత్తులో సమస్యలు తలెత్తకుండా రీసర్వే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. రీసర్వే సమయంలో గ్రామస్తులు తమ భూములకు సంబంధించిన వివరాలను



అధికారులకు అందించి, సర్వే ప్రక్రియ సజావుగా పూర్తయ్యేందుకు పూర్తి సహకారం అందించాలని అదనపు కలెక్టర్ కోరారు. గ్రామసభలో మహబూబ్‌నగర్ రూరల్ తహసీల్దార్ శ్రీనివాసులు, మండల సర్వేయర్, రెవెన్యూ అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# డోకూరులో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

## - అనుమతి లేకుండా ఉపాధ్యాయుడు గైర్హాజరు.. నివేదిక ఇవ్వాలని ఆదేశం
## - మూసివున్న అంగన్వాడీ కేంద్రం.. బాధ్యులపై చర్యలకు ఆదేశం- విద్యా, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి: కలెక్టర్ ఖుష్బూ గుప్తా



**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి బ్యూరో):**

గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ సేవల అమలు, విద్యా సంస్థల్లో బోధన, విద్యార్థులకు అందుతున్న మౌలిక వసతులపై జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆకస్మిక తనిఖీలతో దృష్టి సారించారు. దేవరకద్ర మండలం డోకూరు గ్రామంలో బుధవారం పర్యటించిన ఆమె గ్రామ పంచాయతీ కార్యాలయం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రంతో పాటు కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ని తనిఖీ చేశారు.

**అనుమతి లేకుండా ఉపాధ్యాయుడు గైర్హాజరు!**

ముందుగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో వివిధ రికార్డులను పరిశీలించిన కలెక్టర్ పారిశుద్ధ్య, హాజరు రిజిస్టర్లను తనిఖీ చేశారు. గ్రామ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను గుర్తించి, పంచాయతీ సమావేశాల్లో తీర్మానాలు చేసి అమలు చేయాలని సూచించారు. డ్రైన్లు, రోడ్లను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు దోమలు, ఈగల వ్యాప్తిని అరికట్టేందుకు ఫాగింగ్ నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన ఆమె ఉపాధ్యాయుల హాజరును పరిశీలించారు. తెలుగు ఉపాధ్యాయుడు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరైనట్లు గుర్తించిన కలెక్టర్, దీనిపై సాయంత్రంలోపు నివేదిక సమర్పించాలని సంబంధిత



అధికారులను ఆదేశించారు. పదో తరగతి విద్యార్థులతో మాట్లాడిన ఆమె చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ పాఠ్యాంశాలపై మంచి పట్టు సాధించాలని సూచించారు. అక్షయపాత్ర ద్వారా అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, భోజనం నాణ్యత, మెనూ అమలుపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన, పోషక విలువలతో కూడిన భోజనం అందించాలని సూచించారు.

**మూసివున్న అంగన్వాడీపై ఆరా:**

ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల హాజరు, విద్యాబోధన తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలని, బోధనలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్‌కు కేంద్రం మూసి ఉండటం కనిపించింది. దీనికి కారణాలను సూపర్‌వైజర్‌ను అడిగి తెలుసుకోగా, అంగన్వాడీ టీచర్ కొన్ని రోజులుగా విధులకు హాజరు కావడం లేదని తెలిపారు. దీంతో అంగన్వాడీ కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం వహించవద్దని కలెక్టర్ సూచించారు. సంబంధిత అంగన్వాడీ టీచర్, సూపర్‌వైజర్‌పై తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారిని ఆదేశించారు.



**కేజీబీవీలో వసతుల పరిశీలన**

అనంతరం కేజీబీవీని సందర్శించిన కలెక్టర్ నిర్మాణంలో ఉన్న అదనపు తరగతి గదులను పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతి, ఏ శాఖ ఆధ్వర్యంలో పనులు జరుగుతున్నాయనే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అదనపు తరగతి గదుల నిర్మాణాన్ని నెల రోజుల్లో పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువస్తామని కేజీబీవీ ప్రత్యేక అధికారి అనురాధ తెలిపారు. వంటగది, స్టోర్‌రూమ్‌లను పరిశీలించిన కలెక్టర్ పరిశుభ్రత ప్రమాణాలను తనిఖీ చేశారు. విద్యార్థులకు వంటల్లో నాణ్యమైన కూరగాయలను వినియోగించాలని సూచించారు. కూరగాయల నిల్వ, డైట్ మెనూను పరిశీలించి, మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందుతున్నదా లేదా అని ఆరా తీశారు. సిబ్బంది సంఖ్య, వారి విధుల వివరాలను కూడా పరిశీలించారు. ఆరో తరగతి విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్ వారికి అందుతున్న భోజనం, తాగునీరు, మరుగుదొడ్లు, ఇతర మౌలిక వసతులపై నేరుగా వివరాలు తెలుసుకున్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా, వసతి సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు. కలెక్టర్ వెంట డోకూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి, గ్రామ సర్పంచ్, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

# వెలుగులు ఆరిపోయాయి.. వృత్తి చిహ్నాలు చీకట్లో మగ్గుతున్నాయి..!

## - ఒకప్పుడు సెల్ఫీ పాయింట్.. నేడు చీకటి కోణం

## - కులవృత్తుల చిహ్నాల నిర్వహణపై మున్సిపల్ కార్పొరేషన్ నిర్లక్ష్యమంటూ విమర్శలు

**మహబూబ్‌నగర్ సెప్టెంబర్ 30 ( ప్రజా జ్యోతి బ్యూరో):** బహుజన కులాల సంప్రదాయ వృత్తులకు, వారి శ్రమకు, ఆత్మ గౌరవానికి ప్రతీకలుగా ఏర్పాటు చేసిన కులవృత్తుల చిహ్నాలు నేడు నిర్వహణ లోపంతో కళావిహీనంగా మారుతున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఒకప్పుడు రంగు రంగుల విద్యుత్ దీపాలతో మెరిసిపోతూ పిల్లలు, యువతను విశేషంగా ఆకర్షించిన ఈ ప్రాంతం.. ప్రస్తుతం చీకట్లో మగ్గుతుండటం పట్టణ ప్రజలను విస్మయానికి గురిచేస్తోంది.




### అప్పుడు సెల్ఫీ పాయింట్.. ఇప్పుడు చీకటి పాయింట్!

గతంలో సుందరమైన లైటింగ్, ఫౌంటెన్లతో కళకళలాడిన ఈ ప్రాంతం యువతకు సెల్ఫీ పాయింట్‌గా మారింది. కుటుంబాలతో వచ్చినవారు ఫొటోలు దిగుతూ సందడి చేసేవారు. కానీ ప్రస్తుతం పరిస్థితి మారిపోయింది. దీపాలు వెలగవు.. ఫౌంటెన్లు పనిచేయవు.. చుట్టూ చీకటే.!'ఇక్కడ ఏం ఉంది?' అని దగ్గరకు వెళ్లి చూసేంత వరకు అక్కడ ఏర్పాటు చేసిన చిహ్నాలు కనిపించని పరిస్థితి నెలకొన్నదని స్థానికులు అంటున్నారు.

### అభివృద్ధి నిధులకు వెలుగు.. చిహ్నాలకు చీకటా?

మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వివిధ అభివృద్ధి పనులకు నిధులు ఖర్చు చేస్తున్న పాలకమండలి.. బహుజన కులాల వృత్తి చిహ్నాల నిర్వహణకు మాత్రం ఎందుకు ప్రాధాన్యత ఇవ్వడం లేదనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. “అద్దానికి దుమ్ము పట్టినా ముఖం కనిపించదు” అన్నట్లుగా నిర్వహణ లేకపోతే ఎంత మంచి ఆలోచనతో ఏర్పాటు చేసినా దాని ఉద్దేశం ప్రజలకు కనిపించదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

### చిహ్నాలు పెట్టడం గొప్పదే.. వాటిని కాపాడటం అంతకంటే గొప్పది.!

మాజీ మంత్రి విరసనోల్ల శ్రీనివాస్ గౌడ్ హయాంలో బహుజనుల వృత్తులు, వారి జీవన విధానం, శ్రమకు గుర్తింపుగా ఏర్పాటు చేసిన ఈ చిహ్నాలు కేవలం అలంకార వస్తువులు కావని, అవి ఆయా వర్గాల చరిత్రకు, జీవన పోరాటానికి ప్రతీకలని ప్రజలు పేర్కొంటున్నారు. అలాంటి చిహ్నాలను ఏర్పాటు చేసి వదిలేయడం కాకుండా వాటి నిర్వహణకు ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని వారు కోరుతున్నారు. “మొక్క నాటితే సరిపోదు.. నీళ్లు పోసి పెంచాలి” అన్న సామెతను మున్సిపల్ పాలకులు గుర్తు చేసుకోవాల్సిన సమయం వచ్చిందని పలువురు అంటున్నారు.

### ఫౌంటెన్‌కు నీళ్లు లేవు.. చిహ్నాలకు వెలుగు లేదు.!

ఫౌంటెన్లు పనిచేయక, విద్యుత్ దీపాలు వెలగక, పరిసరాలు చీకటిమయంగా మారడంతో ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.“పేరు గొప్ప.. ఊరు దిబ్బ” అన్న చందంగా “ప్రజా పాలన“లో అభివృద్ధి పేరుతో నిధులు ఖర్చు చేస్తున్నామని చెప్పుకుంటూ, ఇప్పటికే నిర్మించిన ప్రజా ఆస్తుల నిర్వహణను విస్మరిస్తే ప్రయోజనం ఏమిటని ప్రశ్నిస్తున్నారు.బహుజన కులాల వృత్తి చిహ్నాలు చీకట్లో ఉండటం అంటే కేవలం విద్యుత్ దీపాలు ఆరిపోవడం కాదని, వాటి వెనుక ఉన్న శ్రమజీవుల చరిత్ర, సంస్కృతి, ఆత్మగౌరవానికి తగిన గౌరవం దక్కడం లేదనే భావన కలిగించే ప్రమాదం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.

### పాలమూరు పాలకులకు ప్రజల ప్రశ్న ఇదే..!!

అభివృద్ధి అంటే కొత్తవి నిర్మించడం మాత్రమేనా.? ఇప్పటికే ఉన్న ప్రజా ఆస్తులను సంరక్షించడం అభివృద్ధిలో భాగం కాదా.? బహుజనుల వృత్తులకు ప్రతీకలుగా నిలిచిన ఈ చిహ్నాలు మళ్లీ పూర్వ వైభవాన్ని సంతరించుకునేలా మున్సిపల్ కార్పొరేషన్ చర్యలు తీసుకుంటుందా.? లేక “చీకట్లో ఉన్న చిహ్నాలకు ఫైళ్లలోనే వెలుగులు చూపిస్తారా.?” అన్నది వేచి చూడాలి.చీకట్లో ఉన్న దీపాలు వెలిగితేనే కాదు.. పాలకుల దృష్టి పడితేనే ఈ చిహ్నాలకు మళ్లీ పూర్వ వైభవం వస్తుందన్నది ప్రజల అభిప్రాయం.

---

# మహబూబ్‌నగర్‌లో ఉత్సాహంగా మాక్ పార్లమెంట్

## - పార్లమెంటరీ విధానాలను ప్రత్యక్షంగా ఆవిష్కరించిన పీఎం శ్రీ పాఠశాలల విద్యార్థులు

## - రాష్ట్రస్థాయి పోటీలకు ముగ్గురు విద్యార్థుల ఎంపిక

**మహబూబ్‌నగర్ సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి బ్యూరో):** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలోని 26 పీఎం శ్రీ పాఠశాలలకు చెందిన విద్యార్థులతో మాక్ పార్లమెంట్ కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా, క్రమశిక్షణతో నిర్వహించారు. దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ, పార్లమెంటరీ నిబంధనలు, సభ నిర్వహణ విధానంపై విద్యార్థులకు ప్రత్యక్ష అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.మాక్ పార్లమెంట్‌లో విద్యార్థులు వివిధ ప్రజాప్రతినిధులు, మంత్రుల పాత్రలను పోషిస్తూ నిజమైన పార్లమెంట్‌ను తలపించేలా సభను నిర్వహించారు. స్పీకర్‌గా భూమిక, ప్రధానమంత్రిగా కీర్తన, ప్రతిపక్ష నాయకురాలిగా ప్రవళిక వ్యవహరించగా, ఇతర విద్యార్థులు వివిధ శాఖల మంత్రుల పాత్రలను పోషించారు. సభ ప్రారంభంలో స్పీకర్ అనుమతితో ప్రశ్నోత్తరాల సమయాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష పాత్రలో ఉన్న విద్యార్థులు ప్రజా సమస్యలపై ప్రశ్నలు సంధించగా, అధికార పక్షానికి చెందిన విద్యార్థులు సంబంధిత మంత్రులుగా సమాధానాలు ఇస్తూ సభను ముందుకు నడిపించారు. విద్యార్థుల ప్రదర్శన సభా నిర్వహణ, వక్తృత్వం, సమయస్ఫూర్తి, క్రమశిక్షణతో ఆకట్టుకుంది.

### విద్యార్థుల ప్రతిభ అభినందనీయం: డీఈఓ విజయకుమారి

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా విద్యాశాఖ అధికారిణి విజయకుమారి విద్యార్థుల మాక్ పార్లమెంట్‌ను వీక్షించి అభినందించారు. చిన్న వయసులోనే విద్యార్థులు ప్రజాస్వామ్య విలువలు, దేశ చట్టాలు, పార్లమెంటరీ నిబంధనలపై మంచి అవగాహన పెంపొందించుకోవడం అభినందనీయమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, సభా మర్యాదలు, జట్టుకృషి, వక్తృత్వ నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన పెంచేందుకు ఎంతగానో దోహదపడతాయని ఆమె పేర్కొన్నారు. అకాడమిక్ మానిటరింగ్ అధికారి దుంకుడు శ్రీనివాస్ మాట్లాడుతూ మాక్ పార్లమెంట్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సహకరించిన పీఎం శ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయ బృందం, సాంఘిక శాస్త్ర జిల్లా ఫోరంను అభినందించారు.

### రాష్ట్రస్థాయి మాక్ పార్లమెంట్‌కు ముగ్గురి ఎంపిక

ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థుల్లో శశిరేఖ తెలంగాణ




రెసిడెన్షియల్ స్కూల్, బాలానగర్; శ్వేత తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, రామిరెడ్డిగూడెం; కీర్తన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అడ్డాకల్ రాష్ట్రస్థాయిలో జరిగే మాక్ పార్లమెంట్ కార్యక్రమానికి ఎంపికైనట్లు సాంఘిక శాస్త్ర జిల్లా ఫోరం అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. అక్టోబర్ చివరి వారంలో రాష్ట్రస్థాయిలో నిర్వహించనున్న మాక్ పార్లమెంట్ కార్యక్రమంలో వీరు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాంఘిక శాస్త్ర జిల్లా ఫోరం ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ గౌడ్, రథంగ పాణిరెడ్డి, బాలవర్ధన్ రెడ్డి, పాండురంగ, జుర్రు నారాయణ, ఆనంద్, శ్రీలేఖ తదితరులు పాల్గొన్నారు.

# బ్యానర్లపై ‘సేవకులం’... చేతల్లో మాత్రం కాలయాపన.!

## - జర్నలిస్టుల ఇళ్ల సమస్యపై పాలమూరు టు ప్రజాభవన్ పాదయాత్ర

## - 18 రోజుల దీక్షలు.. హామీల వర్షం.. తాళాలు మాత్రం ఎక్కడ.?

## - అక్టోబర్ 10న ప్రజాభవన్‌కు జర్నలిస్టుల పాదయాత్ర

## - అక్రిడిటేషన్ల జాప్యంపై అక్టోబర్ 5న నిరసన.. ఇళ్ల సమస్యపై అక్టోబర్ 6న ధర్నా

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 30 (సాక్ష్యం ప్రజా జ్యోతి బ్యూరో):** “మేము పాలకులం కాదు.. ప్రజల సేవకులం” అంటూ భారీ బ్యానర్లు కట్టుకుని చెప్పుకోవడం ఒక ఎత్తయితే.. అదే ‘సేవకుల’ పాలనలో సంవత్సరాలుగా జర్నలిస్టుల ఇళ్ల సమస్యకు పరిష్కారం చూపక పోవడం మరో ఎత్తుగా మారిందని పాత్రికేయ సంఘాలు మండి పడుతున్నాయి. “మాటల్లోనే ..సేవ.. చేతల్లో జాప్యం“ అన్న చందంగా పరిస్థితి తయారైందని విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ప్రజల సమస్యలను ప్రతిరోజూ వెలుగులోకి తీసుకువచ్చే జర్నలిస్టులకే సొంతింటి సమస్య పరిష్కారం కాకపోవడం పాలనలోని ప్రాధాన్యతలపై ప్రశ్నలు లేవనెత్తుతోందని తెలంగాణ వర్కింగ్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బండి విజయకుమార్, మంగళగిరి యాదగిరి అన్నారు.

### 18 రోజుల దీక్షలు.. హామీల వర్షం..!

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సాధన కోసం జర్నలిస్టులు గతంలో 18 రోజుల పాటు రిలే దీక్షలు నిర్వహించి తమ నిరసనను వ్యక్తం చేశారు. దీక్షా శిబిరానికి ప్రజాప్రతినిధులు వచ్చి హామీలు ఇచ్చారు. నిమ్మరసం ఇచ్చారు. త్వరలోనే సమస్య పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. స్వంతగా స్థలం కొనుక్కొని అయినా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామన్నారు. అప్పుడు వినిపించిన హామీలు జర్నలిస్టుల్లో ఆశలు రేకెత్తించినా.. “మారేపల్లి మాటలు... నీటి మూటలు“ గానే మిగిలి పోయాయి.!. కాలం గడిచేకొద్దీ ఆ హామీలకు కార్యరూపం కనిపించకపోవడంతో “హామీలకు తేదీ ఉందా? అమలుకు గడువు ఉందా?” అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.“మాట ఇచ్చారు.. దీక్షకు వచ్చారు.. నిమ్మరసం తాగించారు.. ఇళ్లు ఇస్తామన్నారు.. ఎన్వోసీలు ఇస్తామన్నారు.. కానీ నెలలు గడిచినా పట్టా కాగితాలు లేవు.. తాళాలు మాత్రం చేతికి రాలేదు” అంటూ జర్నలిస్టులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### ఇల్లు సిద్ధం.. తాళం సిద్ధం.. లబ్ధిదారుడి చేతిలో మాత్రం తాళంచెవి లేదా.?

గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు తాళాలు ఇవ్వడంలో కొనసాగుతున్న జాప్యంపై జర్నలిస్టులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ఇళ్లు నిర్మాణం పూర్తయితే వాటిని లబ్ధిదారులకు అందించడంలో ఇంత జాప్యం ఎందుకు.? అర్హులైన జర్నలిస్టులకు కేటాయింపులు ఎందుకు పూర్తికావడం లేదు.? ఎక్కడ అడ్డంకి ఉంది.? ఆ అడ్డంకిని తొలగించడానికి ఇప్పటివరకు తీసుకున్న చర్యలేమిటి.? అంటూ ప్రశ్నిస్తున్నారు. “ఇల్లు ఉంది.. గోడలు ఉన్నాయి.. గోడలకు సున్నాలు కూడా వేశారు...తలుపులు ఉన్నాయి.. ట్యాప్ లు ఉన్నాయి...తాళాలు కూడా ఉన్నాయి.. కానీ ఆ తాళంచెవి మాత్రం జర్నలిస్టు చేతిలో లేదు” అనే పరిస్థితి ఏర్పడిందని వారు అంటున్నారు.

### “రేపు.. మాపు” అంటూ ఇంకెంత కాలం.?

ప్రజల సమస్యలపై వార్తలు రాస్తూ ప్రభుత్వ యంత్రాంగాన్ని అప్రమత్తం చేసే జర్నలిస్టులే తమ సమస్య కోసం పదేపదే కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి రావడం దురదృష్టకరమని సంఘ నాయకులు పేర్కొన్నారు. “రేపు ఇస్తాం.. మాపు చేస్తాం” అంటూ కాలం గడిపితే సమస్య పరిష్కారం కాదు.. క్యాలెండర్ మాత్రం మారుతుంది. ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే పాత్రికేయుల సమస్యలే పరిష్కారం కాకపోతే.. సామాన్య ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ వ్యవస్థ ఎంత వేగంగా స్పందిస్తుందనే ప్రశ్న సహజంగానే ఉత్పన్నమవుతోంది.




### పాలమూరు టు ప్రజాభవన్.. ఇక పాదయాత్ర.!

వినతులు, ధర్నాలు, దీక్షలు, విజ్ఞప్తులు.. ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఎన్నో ప్రయత్నాలు చేసినా ఇళ్ల సమస్యకు స్పష్టమైన పరిష్కారం లభించకపోవడంతో ఇక “పాలమూరు టు ప్రజాభవన్” పాదయాత్రకు సిద్ధమవుతున్నట్లు తెలంగాణ వర్కింగ్ ఫెడరేషన్ నాయకులు ప్రకటించారు.అక్టోబర్ 10న జర్నలిస్టుల ఇళ్ల సమస్య సాధన కోసం ప్రజాభవన్‌కు పాదయాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పాదయాత్ర కేవలం ఇళ్ల కోసం మాత్రమే కాదని.. సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల సంక్షేమ సమస్యలకు శాశ్వత పరిష్కారం కోరే ఉద్యమానికి ప్రతీక అని స్పష్టం చేశారు.

### అక్రిడిటేషన్ల జాప్యంపై అక్టోబర్ 5న నిరసన

అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు మంజూరు చేయడంలో జరుగుతున్న జాప్యాన్ని నిరసిస్తూ అక్టోబర్ 5న డీపీఆర్వో కార్యాలయం ఎదుట ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించ నున్నట్లు జిల్లా కమిటీ ప్రకటించింది. అర్హత ఉన్న ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ మంజూరు చేయాలని, అనవసర జాప్యానికి స్వస్తి పలకాలని ఫెడరేషన్ డిమాండ్ చేసింది. జర్నలిస్టులకు తాత్కాలిక ఉపశమన చర్యలకే పరిమితం కాకుండా.. వారి కుటుంబాలకు భరోసా కల్పించే శాశ్వత సంక్షేమ చర్యలు అమలు చేయాలని సంఘం కోరింది.

### అక్టోబర్ 6న అర్బన్ మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

జర్నలిస్టుల ఇళ్ల సమస్యపై అక్టోబర్ 6న జిల్లా కేంద్రం లోని స్థానిక అర్బన్ మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఫెడరేషన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బండి విజయకుమార్, మంగళగిరి యాదగిరి తెలిపారు.“ప్రజల సమస్యలపై ప్రతిరోజూ వార్తలు రాసే జర్నలిస్టుల జీవితాల్లోనే సమస్యలు పేరుకుపోతే.. ఆ సమస్యలను ఎవరు రాయాలి.? ఎవరు పరిష్కరించాలి.?” అని వారు ప్రశ్నించారు.

### బ్యానర్లపై ‘పాలకులం కాదు సేవకులం’.. బాధితుల తలుపుల వద్ద మాత్రం తాళం.!

బ్యానర్లపై “పాలకులం కాదు ప్రజల సేవకులం” అని రాసుకోవడం కంటే.. ప్రజల సమస్యలను పరిష్కరించడమే నిజమైన ప్రజాసేవ అని జర్నలిస్టులు వ్యాఖ్యానిస్తున్నారు.“సేవకులం అని చెప్పుకోవడం సులువు.. సేవ చేసి చూపించడం అసలు పరీక్ష”. ప్రభుత్వం మారింది.. పాలకులు మారారు.. కానీ జర్నలిస్టుల ఇళ్ల సమస్య మాత్రం పరిష్కారం కాలేదని పేర్కొన్నారు.“కాలయాపనకు కూడా ఒక హద్దుంటుంది.. హామీకి కూడా ఒక గడువు ఉంటుంది.. గడువు లేని హామీ చివరకు ఆశాభంగానికే దారి తీస్తుంది” అని సంఘ నాయకులు స్పష్టం చేశారు.

### హామీలు కాదు.. కార్యాచరణ కావాలి

ఇకనైనా అధికారులు, ప్రజాప్రతినిధులు జర్నలిస్టుల ఇళ్ల సమస్యపై స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. అర్హులైన జర్నలిస్టుల వివరాలు, ఇళ్ల కేటాయింపు ప్రక్రియ, ఎన్వోసీలు, పట్టాల జారీ, తాళాల పంపిణీ తదితర అంశాలపై స్పష్టత ఇవ్వాలని కోరారు.లేకపోతే అక్టోబర్ 10న పాలమూరు నుంచి ప్రజాభవన్ వరకు జరగనున్న పాదయాత్ర ద్వారా “హామీలతో కాదు.. అమలుతోనే నమ్మకం” అనే సందేశాన్ని ప్రభుత్వానికి తెలియజేస్తామని ఫెడరేషన్ నాయకులు తెలిపారు.ఈ సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ గండీటి నరసింహ, జిల్లా కార్యదర్శి మెలకలపల్లి గోపాల్ మహారాజ్, జాతీయ కమిటీ సభ్యులు పసుపుల శ్రీనివాస్, ఎం.డి. మోయిజ్, జిల్లా సహాయ కార్యదర్శి కోడి సుకుమార్, సీనియర్ జర్నలిస్ట్ ఎం.ఎస్. గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.కే. శ్రీనివాస్,శ్యాముల్ సుందరాచారి, ఎం. దాసు, వేణుగోపాల్ గౌడ్, రామకృష్ణ, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి లింగగళ్ల నరసింహులు, సమీ, అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

# సారూ..........
# జర మమ్మల్ని పట్టించుకోరూ....

అదే నండి.... మేము....... విద్యుత్ దీపాలము.రాత్రి వేళల్లో రోడ్డు పైన వెళ్లే వాహనదారులను మా యొక్క విద్యుత్ కాంతి తో ప్రయానికులను సురక్షితంగా గమ్యం చేరుటకు సాయపడేవారము. మాకిప్పుడా అదృష్టం లేకుండా పోయింది. ఎందుకంటే మహమ్మదాబాద్ మండల కేంద్రం లోని తాండూరు నుండి మహబూబ్నగర్ వెళ్లే హైవే లో గత 15 రోజులుగా ఇలాగే కాంతి హీనంగా పడి ఉన్నాము. మమ్మల్ని పట్టించుకునే నాథు డే లేడు.మమ్మల్ని ఇలా వదిలేసి ఎందుకు మీరు చీకట్లో ఆలా.......... అందుకే...... సారూ జర మమ్మల్ని పట్టించుకోని మరమ్మత్తు చేసి మా వెలుతురు లో హాయిగా పయనించండి.





# ఆర్మూర్‌లో కులవృత్తులపై ఆంక్షలా? సామాజిక వెలివేతలా?

## కులవృత్తులపై ఆంక్షలు సరికాదు.. ఆర్మూర్ ఘటనపై సమగ్ర విచారణ జరపాలి

## డీజీపీ సీవీ ఆనంద్‌కు మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ వినతి

**మహబూబ్ నగర్, సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి బ్యూరో):** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గ పరిధిలో కులవృత్తులపై ఆంక్షలు విధిస్తూ, వాటిని వ్యతిరేకించిన వారిని గ్రామ బహిష్కరణకు గురిచేస్తున్నారనే ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి, వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని మాజీ మంత్రి విరసనోల్ల శ్రీనివాస్ గౌడ్ కోరారు. ఈ మేరకు హైదరాబాద్‌లో డీజీపీ సీవీ ఆనంద్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. తరతరాలుగా కులవృత్తులనే జీవనోపాధిగా చేసుకుని జీవిస్తున్న కుటుంబాలపై ఆంక్షలు విధించడం వల్ల వారి బతుకుదెరువుపై తీవ్ర ప్రభావం పడుతోందని శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. కల్లు గీయడం, చేపలు పట్టడం, చేపలు విక్రయించడం వంటి వృత్తులను అడ్డుకోవడంతో పాటు.. చావు డప్పులు మోయడానికి రేట్లు నిర్ణయించడం, గడ్డం గీయడానికి, బట్టలు ఉతకడానికి ధరలు నిర్దేశించడం వంటి చర్యలు సరికాదన్నారు. వృత్తికి ధర నిర్ణయించడమే కాదు.. బతుకుకూ ఆంక్షలా? అనే పరిస్థితి తలెత్తడం ఆందోళనకరమని ఆయన అన్నారు. ఒక కుటుంబం తరతరాలుగా చేసుకుంటున్న వృత్తిని కొనసాగించకుండా అడ్డుకోవడం వారి జీవనోపాధిని దెబ్బతీయడమే అవుతుందని పేర్కొన్నారు.

### వెలివేతకు ఎవరిచ్చారు అధికారం?

ఆంక్షలను వ్యతిరేకించిన వారిని గ్రామ బహిష్కరణ చేయడం, వారితో మాట్లాడకూడదని ఆదేశించడం, ఆలయాల్లోకి ప్రవేశించకుండా అడ్డుకోవడం, పాలు, నీళ్లు ఇవ్వకుండా చేయడం వంటి చర్యలకు పాల్పడుతున్నారనే ఆరోపణలు తీవ్రమైనవని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. రాజ్యాంగం ఇచ్చిన హక్కులను గ్రామ తీర్మానాలతో రద్దు చేయగలరా? అని ప్రశ్నించారు. ఒక వ్యక్తి లేదా కుటుంబాన్ని సామాజికంగా వెలివేసే హక్కు ఎవరికీ లేదని, ఇలాంటి ఘటనలు జరిగితే అధికారులు వెంటనే స్పందించి బాధితులకు న్యాయం చేయాలని కోరారు.దేశంలో ఒకే రాజ్యాంగం, ఒకే చట్టపరమైన వ్యవస్థ ఉందని, చట్టాన్ని ఎవరూ తమ చేతుల్లోకి తీసుకోకూడదని అన్నారు. వ్యక్తుల



గౌరవానికి, సామాజిక హక్కులకు, జీవనోపాధికి భంగం కలిగించే చర్యలను చట్టం అనుమతించదని పేర్కొన్నారు.

### వృత్తి కులాలపై ఆంక్షలపై విచారణకు డిమాండ్

ఆర్మూర్ పరిసర ప్రాంతాల్లో నాయి బ్రాహ్మణులు, రజకులు, గొల్ల-కురుమలు, గీత కార్మికులు, మత్స్యకారులు ఎదుర్కొంటున్నట్లు పేర్కొన్న సామాజిక వెలివేత, కులవృత్తులపై ఆంక్షలు, దాడుల ఆరోపణలపై సమగ్ర విచారణ జరపాలని డీజీపీని కోరారు.బాధిత కుటుంబాల నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి, ఆరోపణల్లో వాస్తవాలను నిగ్గు తేల్చడంతో పాటు, చట్ట ఉల్లంఘన జరిగినట్లు తేలితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. "చట్టం ఉన్న చోట సామాజిక శిక్షలు, వెలివేతలకు తావుండకూడదు. వృత్తి చేసుకునే హక్కును అడ్డుకోవడం, వ్యక్తుల గౌరవాన్ని దెబ్బతీయడం ప్రజాస్వామ్య సమాజానికి మంచిది కాదు" అని శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు.సామాజిక వెలివేతలు, కులవృత్తులపై ఆంక్షలకు అడ్డుకట్ట వేసి, బాధితులకు రక్షణ కల్పించేలా చర్యలు తీసుకోవాలని డీజీపీని కోరారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ అడ్వకేట్ అధ్యక్షులు దేవరాజ్, బాధిత కుటుంబాల సభ్యులు, వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# పీఎం శ్రీ పాఠశాలల్లో కళలకు పెద్దపీట

## - జిల్లాస్థాయి ఆర్ట్ష్ అండ్ కల్చరల్ యాక్టివిటీస్‌లో విద్యార్థుల ప్రతిభకు వేదిక

## - వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన 8 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపిక

**మహబూబ్‌నగర్ సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి బ్యూరో):** జిల్లా విద్యాశాఖాధికారి ఐ. విజయకుమారి ఆదేశాల మేరకు జిల్లాస్థాయి పీఎం శ్రీ ఆర్ట్స్ అండ్ కల్చరల్ యాక్టివిటీస్ కార్యక్రమాన్ని ప్రభుత్వ మోడల్ బేసి పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని 26 పీఎం శ్రీ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.కార్యక్రమానికి అకాడమిక్ మానిటరింగ్ అధికారి దుంకుడు శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. ఆర్ట్స్ అండ్ కల్చరల్ యాక్టివిటీస్ ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడంతో పాటు వారిలో మానసిక ఉల్లాసం, ఆనందం పెంపొందుతాయని తెలిపారు. విద్యార్థులలో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, కళాత్మక నైపుణ్యాలను అభివృద్ధి చేసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.జిల్లా సైన్స్ అధికారి ఎం.డి. షంషీర్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంతో పాటు విద్యార్థులను ప్రోత్సహించారు.

### 26 పాఠశాలల నుంచి 400 మంది విద్యార్థులు

జిల్లాలోని మొత్తం 26 పీఎం శ్రీ పాఠశాలల్లో నిర్వహించిన ఆర్ట్స్ అండ్ కల్చరల్ యాక్టివిటీస్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయి కార్యక్రమానికి ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 400 మంది విద్యార్థులు, 26 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. సింగింగ్, ఫోక్ డాన్స్, క్లాసికల్ డాన్స్, ఇన్‌స్ట్రుమెంటల్ మ్యూజిక్, పోయెట్రీ రెసిటేషన్, స్టోరీ టెల్లింగ్, డ్రామా/స్కిట్, డ్రాయింగ్ తదితర విభాగాల్లో విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు.

### రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులు

జిల్లాస్థాయిలో ప్రథమ బహుమతి సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు:

- సింగింగ్: శివకృష్ణ జడ్పీహెచ్ఎస్, అడ్డాకల్
- ఫోక్ డాన్స్: కావ్యశ్రీ టీజీ ఎస్‌డబ్ల్యూఆర్ఐఈఎస్, జడ్చర్ల
- క్లాసికల్ డాన్స్: హర్షిత జడ్పీహెచ్ఎస్, కావేరమ్మపేట
- ఇన్‌స్ట్రుమెంటల్ మ్యూజిక్: ఆనంద సాహితి టీజీ ఆర్ఎస్ గర్ల్స్, బాలానగర్
- పోయెట్రీ రెసిటేషన్: చందన టీజీ డబ్ల్యూఆర్ఐఈఎస్, రామిరెడ్డిగూడెం



- స్టోరీ టెల్లింగ్: నిక్షిత శ్రీ టీజీ ఎస్‌డబ్ల్యూఆర్ఐఎస్, రామిరెడ్డిగూడెం
- డ్రామా & స్కిట్: నిక్షిత్ జడ్పీహెచ్ఎస్, నవాబ్‌పేట
- డ్రాయింగ్: బద్రీనాథ్ పీఎం శ్రీ, తాటికొండ

వీరంతా రాష్ట్రస్థాయిలో జరిగే పోటీలకు ఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారు.కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయిబాబాతో పాటు పీఎం శ్రీ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. వెంకట చలపతి, భీంపల్లి శ్రీకాంత్, ప్రభాకర్, మౌనిక, సాయి కమల, చెన్నయ్య, చంద్రయ్య, చంద్రశేఖర్ న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. విద్యార్థుల్లోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించేందుకు ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని నిర్వాహకులు పేర్కొన్నారు.